



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక






సంపుటి: 16 | సంచిక : 86 | బుధవారం 22. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## వరంగల్‌లో రూ.10 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు సీజ్

- నగరంలోని బంగారు ఆభరణాల దుకాణాల్లో బీఐఎస్ అధికారులు తనిఖీలు
- హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిటీ నంబర్ లేకుండానే విక్రయాలు చేపడుతున్నట్లు గుర్తింపు
- 8 కిలోల బంగారు ఆభరణాలను సీజ్ చేసిన అధికారులు

## ప్రైవేటు ఆసుపత్రికి తరలించేందుకు గ్రీన్ సిగ్నల్

- విద్యా వ్యవస్థలో వైఫల్యాలపై 20 రోజులకు పైగా నిరాహార దీక్ష
- పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రైవేట్ ఆసుప్రతికి తరలింపు
- వాంగ్‌చుక్ ఆరోగ్యం విషమించే ప్రమాదం
- అన్ని విషయాల్లోకి కోర్టును లాగొద్దు..

జంతర్‌మంతర్ వద్ద చోటుచేసుకున్న ఘర్షణలో 178 మంది గాయలు

## జీహెచ్‌ఎంసీ ఎన్నికల కోసమే ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాటకం

- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- "క్యూర్‌లో శాస్త్రీయ బద్ధమైన పన్నుల విధానం లేదు.
- ట్యాక్స్ దోపిడీతో ప్రజలపై భారం పడుతుంది.
- ఈ చట్టాన్ని రెసిడెన్షియల్ అసోసియేషన్లు వ్యతిరేకిస్తున్నాయి.
- 7వేల ఇళ్లకు 10వేల దరఖాస్తులు వస్తాయి.
- రూ.వెయ్యి కోట్ల కోసం పేదల నుంచి రూ.10వేలు తీసుకోవడం సరికాదు'
- రాజీవ్ స్వగృహ పేరుతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన ఇళ్లు అలాగే ఉన్నాయి.





# హకీంపేటలో ఎడ్యుకేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలి



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఇప్పటినుంచి ప్రతి నెలా పనుల పురోగతిని తనిఖీ
- ఎడ్యుకేషన్ హబ్‌కు సంబంధించి ఆయా విద్యా సంస్థల భవన నిర్మాణాల తనిఖీ
- నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం
- పనుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులపై చర్యలు తప్పవు
- వారంలోగా ప్లాట్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేయాలి

## యువత భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ పోరాటం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ తెలంగాణ వాణి)

యువత భవిష్యత్ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జికి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని నివాసం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతూ సీఎం రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ మద్దతుగా నిలిచారని చెప్పారు. యంగ్ ఇండియాకు కాంగ్రెస్ అండగా ఉంటుందని సీఎం పేర్కొన్నారు.

## ఇది కాలం తెచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రైతులు చనిపోయినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదు
- లక్సెట్టిపేటలో బీఆర్ఎస్ రైతు సదస్సు
- కాంగ్రెస్ పాలనలో యూరియా కష్టాలు, కరెంటు కోతలు, సాగునీటి అవస్థలు
- కేసీఆర్ పాలనలో నిరంతరాయంగా విద్యుత్, సమయానికి రైతుబంధు అందేవి.
- వ్యవసాయంలో పంజాబ్‌ను తలదన్నే రీతిలో తీర్చిదిద్దారు.
- కాళేశ్వరంతో కేసీఆర్‌కు పేరొస్తుందనే ఆ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారు.
- కాంగ్రెస్ నేతలు ఒకరోజు నీరు లేవంటారు..
- రెండో రోజు మరో కథ చెబుతారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదు..
- కాంగ్రెస్ తెచ్చిన కరవు. సీఎం రేవంత్‌కు రెండే తెలుసు..
- ఒకటి ఓట్లు.. రెండు తిట్లు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది'

## రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకున్న పోలీసులు



హైదరాబాద్ తెలంగాణ వాణి)

ప్రధాని మోడీ నివాసం వద్ద మరోసారి ఉద్రిక్తత నెలకొంది. నీట్ పేపర్ లీక్ పై విద్యార్థులకు మద్దతు ఇస్తూ ప్రధాని నివాసాన్ని ముట్టడించిన రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీతో పాటు ఖర్గే, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ సైతం ఉన్నారు. వీరంతా చేతులకు సంకెళ్లు వేసుకుని మోడీ రాజీనామా చేయాలి, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ ఆందోళన చేపట్టారు. రాత్రి తరవాత కూడా రాహుల్, కాంగ్రెస్ నాయకులు తమ నిరసన కొనసాగించాలని భావించారు. కానీ ఇంతలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అక్కడ నుండి తరలిస్తున్నారు. మరోవైపు కేంద్రం తరపున కేంద్రమంత్రి కేంద్రమంత్రి జితేంద్రసింగ్ రాహుల్ గాంధీతో చర్చలు జరపగా ఆయన ముందు కాంగ్రెస్ ఐదు డిమాండ్లను పెట్టింది.

## 'సన్న వడ్ల కుంభకోణం' వార్తలు.. మంత్రి ఉత్తమ్ రియాక్షన్



- సన్న వడ్ల కుంభకోణం అనేది పూర్తిగా అవాస్తవం
- మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు
- తమ ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి కొందరు కావాలనే ఆరోపణలు

## విద్యార్థులపై పడ్డ ప్రతి లాఠీ దెబ్బకు బీజేపీ మూల్యం చెల్లించుకోక తప్పదు

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పేపర్ లీకులపై శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై కాషాయ పాలకులు చేసిన లాఠీచార్జ్‌ను ఖండిస్తున్నాం
- భావి భారతాన్ని తీర్చిదిద్దే యువతపై లాఠీలు ప్రయోగించడం మోడీ ప్రభుత్వ అహంకారం
- బీజేపీ అసమర్థ పాలనపై పోరాడుతున్న యువతపై లాఠీచార్జ్ చేయడం, పేపర్ లీకులతో విసిగిపోయి,
- బూటుకాళ్ల కింద తొక్కిపడేయడం ఇదేనా మోడీ గారు మీ 'అచ్చే దిన్'?
- తమ న్యాయమైన హక్కుల కోసం, భవిష్యత్తు కోసం శాంతియుతంగా నిరసన
- విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది. యువత పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది.



## వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగుచేయాలి

- రవీంద్రభారతిలో ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- లోటు వర్షపాతం, విద్యుత్తు వినియోగం, ఉత్పత్తి, జలాశయాల్లో నీటి నిల్వలు తగుదల
- భూగర్భ జలాల లభ్యత, తాగునీరు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమీక్షిస్తోంది
- ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగు చేసుకోవాలి
- వేసవిని తలపించే రీతిలో విద్యుత్తు వినియోగం
- జిల్లాల వారీగా నిర్వహించి అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేసి పూర్తిస్థాయి చైతన్యం తీసుకురావాలి
- నిపుణులు,శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి,
- శాస్త్రీయ అవగాహనతోనే ప్రకృతి సవాళ్లను అధిగమించగలం
- ఎల్ నినోపై రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సులో డిప్యూటీ సీఎం



## లోక్ భవన్ ముట్టడికి విద్యార్థి సంఘాల యత్నం

- నీట్ అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను భర్తరఫ్ చేయాలి
- పోలీసులు, ఆందోళనకారుల మధ్య తీవ్ర తోపులాట, వాగ్వాదం
- పోలీసుల తీరును ఖండించిన విద్యార్థి సంఘాలు
- దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య హక్కులు, విద్యా హక్కుల కోసం పోరాటం
- ధర్మేంద్ర ప్రదాన్?ను బర్తరఫ్ చేయాలి: విద్యార్థి సంఘాలు



## దేశవ్యాప్తంగా అతి భారీ వర్షాలు

దేశవ్యాప్తంగా వర్షాలపై తెలంగాణ వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. మరో 3,4 రోజులు నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉండే అవకాశం ఉందని తెలిపింది. వీటి ప్రభావంతో ఉత్తర, తూర్పు, ఈశాన్య భారత్ లో విస్తారంగా వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. పలు రాష్ట్రాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. గుజరాత్, మహా రాష్ట్రలో అతిభారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అదే విధంగా జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, లడఖ్ లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి భారీ వర్షసూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇదిలా ఉంటే ఇప్పటికే దేశ´వ్యాప్త ంగా పలు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మాత్రం వర్షాలు తక్కువగానే కురుస్తున్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో మాత్రం భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో వరదలు రావడం, కొండ´చరియలు విరిగిపడటం చేసుకుంటున్నాయి.

# సంపాదకీయం

## జీవనోపాధికి కుట్టు మిషన్

పూర్వకాలంలో నూలు వస్త్రాలను శ్రమించి చేతులతో కుట్టుకునే సంస్కృతి నుంచి నేడు కుట్టు యంత్రం లేదా సూయింగ్ మిషన్ ఆవిష్కరణ తర్వాత అతి తక్కువ సమయం, శ్రమ వెచ్చించా అత్యంత సులభంగా, అందమైన రీతుల్లో వస్త్రాలు కుట్టుకోవడానికి మార్గం సుగమం అయ్యింది. నేడు ఇంటింటి నేస్తమైంది కుట్టు మిషన్. మహిళలకు ఆప్తమిత్రుడిలా నిలుస్తూ, జీవనోపాధులను చూపుతోంది. నేడు వస్త్ర పరిశ్రమ కొత్త పుంతలు తొక్కడానికి, నేడు కుట్టు మిషన్లు మానవ ప్రమేయ యంత్రాలు, ఎలక్ట్రానిక్, కంప్యూటరైజ్డ్, ఎలక్ట్రిక్ రూపాల్లో పలు సైజులు, ఆకృతుల్లో కనిపిస్తున్నాయి. కుట్టు మిషన్ల రాకతో టైలరింగ్ వృత్తితో పాటు అసంఖ్యాక మహిళలు ఇంటి నుంచే బట్టలు కుడుతూ తమ తమ జీవనోపాధులను పొందడం సాధారణమైంది. కుట్టు మిషన్ ఆవిష్కరణ మానవాళి నిత్యజీవి తంలో, జీవనశైలిలో విప్లవాత్మక మార్పు లకు నాంది పలికింది. ఫ్యాషన్ ప్రపంచానికి ఇది ఓ అద్భుత వరంగా మారింది. పెద్ద ఎత్తున వస్త్రాలను తయారు చేయడం, ఫ్యాషన్ లోకంలో అసంఖ్యాక డిజైన్లను పరిచయం చేయడం, వస్త్ర పరిశ్రమ రూపురేఖల్ని మార్చి వేయడం కొనసాగుతోంది. నేడు టైలరింగ్ వృత్తులు, ఫ్యాషన్ డిజై నర్లు, సాధారణ మహిళలు, అభిరుచి కలిగిన వ్యక్తులు కుట్టు మిషన్ ప్రాధాన్యాలను గుర్తించి దాని ప్రచారానికి ఎనలేని కృషి చేస్తున్నారు. జాతీయ కుట్టు మిషన్ దినం వేదికగా కుట్టు మిషన్ ప్రదర్శనలు, కుట్టు మిషన్ పనితీరు పట్ల అవగాహన, మిషన్ సహాయంతో తయారు చేసిన పలు రకాల వస్త్రడిజైన్ల ప్రదర్శనలు, ప్రఖ్యాత టైలర్లను సన్మానించడం లాంటివి చేయవచ్చు. కుట్టు మిషన్ చరిత్ర 150 ఏండ్ల క్రితమే ప్రారంభమైంది. 1829 జూన్ 13న ఫ్రెంచ్ టేఫెంచ్ బార్థలెమి టిమ్మోనియర్ కృషితో కుట్టు యంత్రం తయారైంది. అంతకుపూర్వం పలు ప్రయత్నాలు జరిగిన విషయం కూడా జరగడం జరిగింది. 10 సెప్టెంబర్ 1847న అమెరికన్ ఇలియాస్ హోవె తొలిసారి కుట్టు మిషను పేటెంట్ చేసారు. 1851లో ఐజాక్ సింగర్ అను శాస్త్రవేత్త అత్యాధునిక కుట్టు యంత్రం రూపొందింది వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడం జరిగింది. ఇలా కుట్టు మిషన్ తయారీలో తమ మేధస్సును వెచ్చించిన పలువురు ఆవిష్కర్తలకు కృతజ్ఞతలు తెల పడం మన కనీస బాధ్యత అవుతుంది. నేడు వస్త్ర పరిశ్రమ పెద్ద ఎత్తున పెరగడా నికి పునాదిగా కుట్టు మిషన్ నిలుస్తున్నది. నేడు కుట్టు మిషన్ సామాన్యుల ఇంటిలో ఒక భాగం అయ్యింది. మహిళలు తమ ఇంటి వస్త్రాలను, జీవనోపాధిగా ఇతరుల వస్త్రాలను కుట్టడానికి మన కుట్టు మిషన్ దోహదపడుతున్నది. మనకు వస్త్రాలను కుట్టి, మన అందాన్ని ఇనుమడింపజే స్తున్న టైలర్స్కు కృతజ్ఞతలు తెలుపుదాం. కుట్టు మిషన్ల ప్రదర్శనలకు వెళ్లి పలు రకాల కుట్టు యంత్రాలను చూసి వద్దాం.

## వర్షాకాల వ్యాధుల నివారణకు టేకులపల్లిలో దోమల మందు పిచికారీ, ఉచిత వైద్య శిబిరం





**టేకులపల్లి, జూలై 21 (తెలంగాణ వాణి):**
వర్షాకాలంలో సీజనల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు టేకులపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో దోమల మందు పిచికారీ, ఫాగింగ్ నిర్వహించడంతో పాటు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోడ బాలు నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో నీరు నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే'లిగా పాటించాలని సూచించారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. మెడికల్ క్యాంప్‌లో గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోగులపూడిలో ఆదివాసి కొండరెడ్ల సంఘం కార్యకర్తల సమావేశం

**కొండరెడ్ల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపు**



**అశ్వారావుపేట, జూలై 21 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గోగులపూడి గ్రామంలో ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ముఖ్య కార్యకర్తల సమావేశం గురుగుంట్ల బాబురెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముర్ల రమేష్ మాట్లాడుతూ, కొండరెడ్లు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో తీవ్ర వెనుకబాటుకు గురవుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు, బడ్జెట్ కేటాయింపులు ఉన్నప్పటికీ వాటి ఫలాలు కొండరెడ్లకు చేరడం లేదని విమర్శించారు. పోడు భూములకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, కొండరెడ్లకు విద్య, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కొండరెడ్ల సమ స్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు, ఆంధ్ర--తెలంగాణ రాష్ట్రాల కార్యకర్తలు, కొండరెడ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో దొంతికుంట చెరువు ఉనికికి ముప్పు?

**ఆధునీకరణ పనులపై రైతులు, పట్టణ ప్రజల ఆందోళన**



**అశ్వారావుపేట, జూలై 21 (తెలంగాణ వాణి):**
అశ్వారావుపేట పట్టణానికి ప్రధాన నీటి వనరైన దొంతికుంట చెరువు ఆధునీకరణ పనులపై ఆయకట్టు రైతులు, స్థానిక ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రూ.5 కోట్లతో చేపడుతున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణం వల్ల చెరువు విస్తీర్ణం తగ్గడంతో పాటు, వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి భవిష్యత్తులో పట్టణం ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఇరిగేషన్ డీఈని నిలదీసిన రైతులు, చెరువులోకి వచ్చే సహజ కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించకుండా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. జంగారెడ్డిగూడెం రోడ్డు వైపు నుంచి వచ్చే తూములు మూసుకుపోవడంతో గౌడ్‌బజార్, మంగళబజార్, సంత మార్కెట్ ప్రాంతాలు చిన్న వర్షానికే జలమయం అవుతున్నాయని తెలిపారు. వాకింగ్ ట్రాక్ వద్ద భారీ పైపులు లేదా తోరలు ఏర్పాటు చేసి వర్షపు నీరు చెరువులోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, ఇన్‌ఫ్లో కాలువల ఆక్రమణలను తొలగించాలని, రెవెన్యూ--ఇరిగేషన్ శాఖలు నిర్వహించిన సర్వే వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. లోపాలను వెంటనే సరిదిద్దకపోతే భవిష్యత్తులో పట్టణం ముంపునకు గురైతే అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరిస్తూ, ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు, స్థానికులు కోరారు.

## ఘర్షణలకు చెక్.. ఇరువర్గాలపై కేసులు, బైండ్ ఓవర్ చర్యలు

**శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు : 3 టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి**



**కొత్తగూడెం, జూలై 21 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న రెండు వర్గాల మధ్య ఘర్షణ ఘటనపై పోలీసులు వేగంగా స్పందించారు. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. ప్రజల్లో భయాందోళనలు నెలకొనకుండా, శాంతిభద్రతలు దెబ్బతినకుండా ఉండేందుకు ఇరువర్గాల వ్యక్తులకు పోలీసులు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించేందుకు చట్టపరమైన చర్యల్లో భాగంగా వారిని బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెం 3 టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ప్రజలకు కీలక సూచనలు చేశారు. వ్యక్తిగత లేదా వర్గాల మధ్య తలెత్తే వివాదాలను చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నించకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలు, గొడవలు, దాడులు లేదా ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ప్రజలంతా చట్టాన్ని గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## రైతుసేవే పాల్వంచ సొసైటీ పాలకవర్గం ధ్యేయం : సొసైటీ అధ్యక్షులు కొత్వాల



**పాల్వంచ, జులై 21 (తెలంగాణ వాణి)**
రైతుల సేవే ధ్యేయంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తున్నదని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డి.సి ఏం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ 2025-26 సం॥లో రబీ సీజన్ లో పాల్వంచ, ప్రభాతనగర్, కారేగట్టు, సోములగూడెం, సంగం (ఐదు) ధాన్యం కోనుగోలు కేంద్రాల ద్వారా 314 మంది రైతులనుండి సుమారు రు.5.90 కోట్ల విలువ గల 25 వేల క్వింటాళ్ళ ధాన్యం రైతుల ద్వారా కోనుగోలు చేశామన్నారు. మొక్కజొన్న పంటకుగాను ఉల్వనూరు కేంద్రం నుండి రైతుల ద్వారా రు.4.25 కోట్ల విలువగల 17.725 క్వింటాళ్ళ మొక్కజొన్న కొనుగోలు చేశామన్నారు. ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎకరానికి 12 వేల రు॥లు రైతు భరోసా పైకం రైతులు పొందారన్నారు. రైతులకు ఆన్లైన్ ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నా మన్నారు. ప్రభుత్వం సూచించిన వరి విత్తనాలను పంటగా వేసి ప్రభుత్వం ద్వారా క్వింటాకు రు.500 బోనస్ పొందాలన్నారు. రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి, రెన్యువల్ చేయించుకోవాలని, తద్వార ప్రభుత్వం 3 శాతం వడ్డీ రాయితిని పొందాలన్నారు. మండలం లోని రైతులు సొసైటీ ద్వారా జరిగే పథకాలను పొంది, సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసుదన్ రావు, భూక్యా కిషన్, సీ.ఈ.వో. జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న జయముఖి ఇంజినీరింగ్ కాలేజీ

- కాలేజీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట జూలై 21( తెలంగాణ వాణి ప్రతినిధి)**
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని జయముఖి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు గత రెండు నెలలుగా ప్రాక్టికల్స్, సెమిస్టర్లు నిర్వహించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస ముదిరాజ్ తో పాటు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, "పిడిఎస్ యు"రాష్ట్ర నాయకులు గుర్రం అజయ్ లు కాలేజీ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాలేజీ మేన్ గేట్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఏమీ జరిగింది అని తెలుసుకోగా కాలేజీ నిర్వాహకులు గత రెండు నెలలుగా సెమిస్టర్, ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారని సంవత్సరం కాలం చదువుకొని పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారు అని రెండు నెలలుగా ఎదురు చూస్తున్న ఆ విద్యార్థుల కళ్లలోని ఆవేదన చూస్తే మా మనసులు చలించాయని అన్నారు. విద్యార్థుల నుండి అనేక రూపాల్లో ఫీజుల పేరిట భారీగా వసూలు చేసి దండుకుని సకాలంలో పరీక్షలు నిర్వహించకపోవడం చాలా దుర్మార్గమని కాలేజీ యజమాన్యం వారి అంతర్గత సమస్యలను విద్యార్థులపై చూపించడం వారిని అయోమయానికి గురి చేయడం యాజమాన్యం హేయమైన చర్య అని విమర్శించారు. గత రెండు నెలల నుండి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించకపోవడం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ పరీక్షలు సకాలంలో నిర్వహించకుండా కాలేజీకి రాకుండా తప్పించుకుని తిరుగుతున్నారని విద్యార్థులు తెలిపారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఉన్నత విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ జయముఖి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థుల పరీక్షలు నిర్వహించాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే కూడా విద్యార్థుల పరీక్షల పట్ల చొరవ తీసుకోవాలని సూచించారు. బీసీ సంక్షేమ సంఘం మరియు విద్యార్థి సంఘాలతో కలిసి 23వ తేదీన విద్యార్థులతో నర్సంపేటలోని వరంగల్ రోడ్ లో గల అమరవీరుల స్థూపం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 'పిడిఎస్ యు"ఏఐఎస్ఎఫ్,నాయకులు విద్యార్థులు,విద్యార్థినులు పాల్గొన్నారు.



## సిపి శ్వేత రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

- నెక్కొండ ఎస్ఐ మహేందర్ సస్పెన్షన్
- మండల కేంద్రంలో సంబరాలు

**నర్సంపేట జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల ఎస్ఐ మహేందర్ పై వచ్చిన అవినీతి ఆరోపణలపై శాఖాపరంగా విచారణ చేపట్టగా, ప్రాథమికంగా ఆరోపణలకు ఆధారాలు ఉన్నట్లు అధికారులు గుర్తించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..విధుల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి పాటించకుండా అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం,అమాయకులపై రౌడీషీట్లు నమోదు చేసి మానసిక ఇబ్బందులకు గురిచేయడం వంటి ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీశాయని పేర్కొన్నారు. ఇకపై అయినా చట్టం ముందు అందరూ సమానులనే రాజ్యాంగ స్ఫూర్తిని పాటిస్తూ, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని,నెక్కొండలో ప్రతి పౌరుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరారు. అలాగే,అవినీతి ఆరోపణలపై చర్యలు తీసుకొని ఎస్ఐ మహేందర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి చిత్రపటానికి నెక్కొండ మండల ప్రజలు పాలాభిషేకం చేశారు. అలాగే నెక్కొండ మండల ప్రజల తరఫున శ్వేతా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏటూరునాగారం ఐటీడీఏలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి: తుడుందెబ్బ

**ఏటూరునాగారం, జూలై 21 (తెలంగాణ వాణి):**



ఏటూరునాగారం ఐటీడీఏలో ఖాళీగా ఉన్న ఏపీఓ, ఏఓ, ఎస్ఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిసె బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐటీడీఏలో అధికారుల కొరత కారణంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలు కావడం లేదని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే ఖాళీలను భర్తీ చేసి ఐటీడీఏను బలోపేతం చేయాలని, లేనిపక్షంలో దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## పరీక్షలో వ్యక్తి మార్పిడి కేసు.. నిందితులకు మూడేళ్ల జైలు

**ములుగు, జూలై 21 (తెలంగాణ వాణి):**



ములుగు పోలీస్ స్టేషన్‌లో నమోదైన పరీక్షలో వ్యక్తి మార్పిడి కేసులో ఇద్దరు నిందితులకు ప్రిన్సిపల్ జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి జ్యోత్స్న మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు. 2017లో పదో తరగతి పరీక్షల సమయంలో అభ్యర్థికి బదులుగా మరో వ్యక్తి పరీక్ష రాస్తుండగా ఇన్విజిలేటర్ గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదైంది. విచారణలో సాక్ష్యాధారాలు రుజువుకావడంతో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి, శిక్ష పడేలా కృషి చేసిన డీఎస్పీ కిషోర్ కుమార్, ఎస్ఐ నాగరాజు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, కోర్టు కానిస్టేబుల్ నరేష్ తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఇల్లందు--బొమ్మనపల్లి మార్గంలో ట్రాఫిక్ డైవర్షన్ ఎత్తివేత

**నేటి నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి**

**కొత్తగూడెం, జులై 21 (తెలంగాణ వాణి)**



ఇల్లందు క్రాస్ నుండి బొమ్మనపల్లి క్రాస్ మధ్యలోని లోతువాగు గ్రామం వద్ద జాతీయ రహదారి (ఎన్ హెచ్-930పి)పై ఉన్న ఓవర్ బ్రిడ్జికి చేపట్టిన మరమ్మత్తు పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో అమలులో ఉన్న ట్రాఫిక్ డైవర్షన్ ఆంక్షలను ఈనెల 22 వ తేదీ నుండి ఎత్తివేస్తున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. రేపు ఉదయం నుంచి వాహనాలు యథావిధిగా ఓవర్ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, సూచిక బోర్డులు, ట్రాఫిక్ పోలీసుల సూచ నలను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకా రంతో మరమ్మత్తు పనులు సజావుగా పూర్తయ్యాయని, భవిష్యత్తులో కూడా ట్రాఫిక్ నిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధి కారులు సమన్వయంతో విజయవంతంగా మరమ్మత్తు పనులను పూర్తి చేయడంపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంబంధిత అధికారులను, ఇంజినీరింగ్ సిబ్బందిని, పోలీసు అధికారులను అభినందించారు.ఖ

## నేడు ఐటీడీఏ ఆధ్వర్యంలో యువజన శిక్షణ కేంద్రం ప్రారంభం

**అశ్వారావుపేట, జూలై 21 (తెలంగాణ వాణి):**
అశ్వారావుపేట గిరిజన భవన్‌లో ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో యువజన శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ముఖ్య అతిథులుగా హాజరవుతారు. నిరుద్యోగ గిరిజన యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ, భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్, శిక్షణ అనంతరం గుర్తింపు పొందిన సర్టిఫికెట్‌తో పాటు ఉపాధి అవకాశాల కల్పన ఈ కార్యక్రమం లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అర్హులైన యువత అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రజలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటారు.

## స్ఫూర్తి ప్రదాత చల్లా శివయ్య

**పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా**



**వనపర్తి : జూలై 21, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లా విద్యాశాఖకు 37 సంవత్సరాల పాటు సేవలందించి ప్రధానోపాధ్యాయుడిగా ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన చల్లా శివయ్య చక్కటి స్ఫూర్తి ప్రదాత అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.మంగళవారం వనపర్తి పట్టణంలోని ఆయన స్వగృహంలో శాలువ జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు గుణాత్మకమైన విద్యానందించడమే గాక ప్రధానోపాధ్యాయుడిగా పాఠశాలల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని తెలిపారు.ఇన్నాళ్ల తన ఉపాధ్యాయ జీవితంలో అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు మార్గదర్శకుడిగా ఉంటూ ఉన్నతాధికారుల ప్రజా ప్రతినిధుల ప్రశంసలు అందుకున్నారని శంకర్ గౌడ్ పేర్కొన్నారు.ఈనాటి కార్యక్రమంలో పానగల్లు ఎంఇఓ ఆనంద్,పిఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు బౌద్ధ రెడ్డి,కళావేదిక ప్రతినిధులు బైరోజు చంద్ర శేఖర్,దేశి రాములు యాదవ్,గంధం నాగరాజు,డా.బి.శ్యాం సుందర్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ పారదర్శకంగా నమోదు చేయించాలి

- రోజువారీగా నమోదవుతున్న డిజిటలైజేషన్ నివేదిక పరిశీలన
- వనపర్తి డిసిసి చీఫ్, శివసేనారెడ్డి




**వనపర్తి : జూలై 21, (తెలంగాణ ప్రతినిధి)**
రాష్ట్రంలో నడుస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా సమర్థవంతంగా, వేగవంతంగా పూర్తిచేయాలని బిఎల్ ఏ -2 లు, ఇన్చార్జిలు, మండల, పట్టణ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సర్ ప్రక్రియ పురోగతిపై రివ్యూ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ఏప్పటికప్పుడు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జూమ్ కాల్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఏ -2, ఇన్చార్జిలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అలాగే సర్ డిజిటలైజేషన్ ప్రక్రియ మొదలైన నాటి నుంచి మండలాల గ్రామాల వారీగా నివేదికను పరిశీలిస్తూ.. కొన్ని గ్రామాలలో మందకోడిగా నడుస్తున్న బూత్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టి నడుచుకోవాలన్నారు. మిగిలిన సమయాన్ని గుర్తుపెట్టుకుని, గ్రామాలను మండలల్లో ఉంటూ పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే 100% పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్, పట్టణాధ్యక్షులు కదిరే రాములు, ఇన్చార్జిలు, కోళ్ల వెంకటేష్, శరవంద, విజయలక్ష్మి, బి కృష్ణ, చంద్రమౌళి, పలువురు పాల్గొన్నారు.

## మేడిగడ్డకు పెరుగుతున్న వరద



**మహదేవపూర్ జులై 21 తెలంగాణ వాణి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలంలోని మేడిగడ్డ లక్ష్మిబ్యారేజీకి వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా బ్యారేజీకి వరద నీటి ప్రవాహం పెరుగుతూ వస్తుంది. దీంతో అధికారులు ముందస్తు చర్యగా బ్యారేజీకి ఉన్న మొత్తం 85 గేట్లను పూర్తిగా ఎత్తివేసి, వచ్చిన నీటిని వచ్చినట్టుగా దిగువకు విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో అవుట్ ఫ్లో 16,620 క్యూసెక్కులుగా నమోదు అయ్యి సమానంగా కొనసాగుతోంది. ఎగువన వర్షాలు ఇలాగే కొనసాగితే ప్రవాహం మరింత పెరిగే అవ కాశం ఉండటంతో నీటిపారుదల శాఖ అధికారులు బ్యారేజ్ వద్ద వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సర్వేను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 21 (తెలంగాణ వాణి):**
కొంపల్లి డివిజన్ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (**Special Intensive Revision--SIR**) కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం పరిశీలించారు. జయభేరి పార్క్ సమీపంలోని పియర్సన్ స్కూల్‌లో నిర్వహించిన ప్రత్యేక సర్వే కేంద్రాన్ని సందర్శించిన ఆయన, స్థానిక బీఎల్‌ఓలతో కలిసి ఓటరు నమోదు, పేర్ల సవరణలు, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైన వారు సంబంధిత ఎన్యూమరేషన్ ఫారాలను నింపి సమర్పించాలని తెలిపారు. అనంతరం ఓటర్లకు దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, కావలి గోపాల్, భాస్కర్, ఖదీర్, కిషోర్, నవీన్, ఉదయ్, నాగరాజు, బాలు, శ్రీను, రవీందర్ పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు 'నో' చెప్పండి.. ఉజ్వల భవిష్యత్తుకు 'యెస్' చెప్పండి!

- వీవీఆర్ గార్డెన్స్‌లో ఘనంగా 'యాంటీ డ్రగ్స్' అవగాహన సదస్సు
- గంజాయి, మాదకద్రవ్యాల జోలికెళ్తే జీవితాలు నాశనం

**చౌటుప్పల్, జులై 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన, సురక్షితమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు, యువత భాగస్వాములు కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వీవీఆర్ గార్డెన్స్‌లో విద్యార్థులు, యువతకు 'యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు' నిర్వహించారు.సీఐ జి మన్మథ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ డి.ఎస్.పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా విద్య, కుటుంబ జీవితం, భవిష్యత్తు నాశనమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత క్షణికావేశంలో చెడు అలవాట్లకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హితవు పలికారు. సమాజంలో ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే భయం లేకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ అవగాహన సదస్సుకు చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు, యువత అత్యంత ఉత్సాహంగా హాజరయ్యారు. మత్తు పదార్థాల రహిత సమాజం కోసం తమ వంతు సహకారం అందిస్తామని, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని వీవీఆర్ గార్డెన్స్ ప్రాంగణంలో ఐక్యంగా ప్రతిజ్ఞ చేశారు. "డ్రగ్స్‌కు నో చెప్పండి... ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఎస్ చెప్పండి" అనే నినాదాలతో సభామండపం మార్మోగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది, పలు కళాశాలల విద్యార్థులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## పార్లమెంటులోఉపాధి హామీ పథకం అమలుపై కేంద్రాన్ని నిలదీత

**వరంగల్ ఎంపీ కడియం కావ్య.**



**హన్మకొండ జులై 21 (తెలంగాణ వాణి టౌన్)**
వరంగల్ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) అమలు, ఉపాధి కల్పన, వేతనాల చెల్లింపుల స్థితిగతులపై వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఉపాధి కోరిన కుటుంబాలకు ఎంత మేర పని కల్పించారు? సగటున ఎన్ని పనిదినాలు లభించాయి? వేతనాల చెల్లింపుల్లో ఏమైనా బకాయిలు ఉన్నాయా? అనే అంశాలపై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖను ఆమె వివరణ కోరారు.వరంగల్ ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేశ్ పాస్వాన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం, వరంగల్ జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కోరిన అర్హ కుటుంబాల్లో 99.99 శాతం మందికి, 2025-26 ఆర్థిక సంవత్సరంలో 99.97 శాతం మందికి పని కల్పించారు. ఒక్కో కుటుంబానికి సగటున 2024-25లో 41.12 పనిదినాలు, 2025-26లో 27.89 పనిదినాలు లభించాయన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడంలో వరంగల్ జిల్లా మెరుగైన ఫలితాలు సాధించడం సంతోషకరమన్నారు.. గ్రామీణ ప్రజల సమస్యలను పార్లమెంట్ వేదికగా ప్రస్తావిస్తూ, వారి హక్కులు, సంక్షేమ పథకాల అమలుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు.వేతనాల చెల్లింపుల విషయంలో కూడా వరంగల్ జిల్లాలో ఎలాంటి పెండింగ్ బకాయిలు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయడం సానుకూల పరిణామమని కడియం కావ్య పేర్కొన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కూలీల ఖాతాల్లోకి నేరుగా వేతనాలు జమ కావడం వల్ల పారదర్శకత పెరిగిందన్నారు. భవిష్యత్తులో ఉపాధి కల్పన రోజులను మరింత పెంచడంతో పాటు మహిళలు, బలహీన వర్గాల భాగస్వామ్యాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని వరంగల్ ఎంపీ అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన ఆస్తుల సృష్టి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా కోరారు.

## తిమ్మారెడ్డి గ్రామంలో పోలీసుల అవగాహన సమావేశం




**ఎల్లారెడ్డి, జూలై 21 (తెలంగాణ వాణి):**
ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో ఎస్‌డీపీఓ గ్రామస్తులతో అవగాహన సమావేశం నిర్వహించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, నేరస్థుల గుర్తింపుకు కలిగే ప్రయోజనాలను వివరించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే మాదక ద్రవ్యాలు, గంజాయికి యువత దూరంగా ఉండాలని, అక్రమ కార్యకలాపాల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని కోరారు.కార్యక్రమంలో ఎస్ఐ రాజు, సర్పంచ్ అనసూయ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరిస్తామని గ్రామస్తులు హామీ ఇచ్చారు.

# గ్రామదేవతలు ప్రజలకు రక్షణ కవచాలు

- బోనాలు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి
- పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్న మాజీ మంత్రి

**వనపర్తి : జూలై 21, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
గోపాల్ పేట మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగిన పెద్దమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బోనాలు ఎత్తుకున్న మహిళలకు స్వాగతం పలికి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిర్వాహకులు ఆలయ మర్యాదలతో నిరంజన్ రెడ్డిని ఆహ్వానించి సన్మానించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామదేవతలు ప్రజలకు రక్షణ కవచాలుగా నిలుస్తారని బోనాలు మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి అవే భావితరాలకు ఆదర్శంగా నిలిచి భక్తిభావాలు పెరిగి సమాజములో సుఖసంతోషాలు కలుగుతాయని అన్నారు.
పెద్దమ్మ తల్లి దయతో ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో అష్టాయిశ్వర్యలతో ఉండేలా ఆశీర్వదించాలని గౌరవ నిరంజన్ రెడ్డి గారు అమ్మ వారిని ప్రార్థించారు.

**జాతరలో నిరంజనుడి సందడి**
పెద్దమ్మ పండుగ సందర్భంగా వెలసిన తినుబండారాల దుకాణా లను సందర్శించి వ్యాపారస్తులను ఆప్యాయంగా పలకరించి అక్కడి స్వీట్స్ తమ వెంట ఉన్న శ్రేణులకు,భక్తులకు పంచి కొద్దిసేపు సందడి చేశారు.నిరంజన్ రెడ్డి వెంట సర్పంచ్ కె.స్వప్న భాస్కర్, బి.బాలరాజు, రాజేష్ గౌడ్,ఎద్దుల.గోపాల్, వడ్డే.గోపాల్,మన్నే నాయక్,,మతీన్,బాబు మేస్త్రీ, తదితరులు ఉన్నారు.

**ఉపాధ్యాయుడై విద్యార్థులకు అప్యాయ బోధన**
నియోజకవర్గ వ్యాప్తంగా"సర్"(ఓటర్ జాబితా సవరణ)లో ప్రజలు



విధిగా పాల్గొనాలని అవగాహన కల్పిస్తూ మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి చేస్తున్న పర్యటనలు సత్ఫలితాలను ఇస్తుంది.వనపర్తి మండలంలో అంజనగిరి గ్రామంలో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణను పరిశీలిస్తూ అంజనగిరి ప్రాథమిక పాఠశాలలో కాసేపు తరగతి గదిలో ఉపాధ్యాయుడై విద్యార్థులకు ప్రత్యేక బోధన చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులంత ప్రతిరోజు పరిశుభ్రంగా ఉండాలని శాకాహార తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో మేధాసంపత్తి పెరుగుతుందని అన్నారు శాకాహారంలో మాంస కృత్తులకు మించి ప్రోటీన్స్ ఉంటాయని అన్నారు. కూరగాయలు, ఆకుకూరలు పట్ల ఉపాద్యాయులు పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు.కూరగాయల వినియోగం వల్ల లాభాలను నిరంజన్ రెడ్డి వివరిస్తూ నేను క్యారెట్ తినకపోవడం వల్ల కళ్ల అద్దాలు వచ్చాయని చమత్కరించారు.బోర్డు మీద నియోజకవర్గం,గ్రామాల, రాష్ట్ర పేర్లు వ్రాసి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు.ప్రజలతో, విద్యార్థులతో నిరంజన్ రెడ్డి కలిసిపోవడం చూసిన గ్రామస్థులు నాయకులు, కార్యకర్తలు పదవి ఉన్నా లేకున్న ప్రజల పట్ల తన ఆత్మీయతను చూపుతున్న నిరంజన్ రెడ్డి సేవాభావాన్ని కొనియాడారు. ఉపాద్యాయులు తమ పాఠశాలకు వచ్చి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మా యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జన జాగరణ యాత్ర లగోడపత్రిక ఆవిష్కరణ




**ఎల్లారెడ్డి, జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎల్లారెడ్డి మండలంలోని మోడల్ స్కూల్‌లో జరుగుతున్న మండల స్థాయి శిక్షణ శిబిరంలో కోర్స్ డైరెక్టర్, మండల విద్యాధికారి రాజులు చేతుల మీదుగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలోని జన జాగరణ యాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూలై 22న ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డిలో, సాయంత్రం 5 గంటలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే జన జాగరణ బస్సు యాత్రలో ఉపాధ్యాయులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియలో వేగం పెంచాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.**

**నిర్మల్, జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) డిజిటలైజేషన్ ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ మీద రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో వెనుకబడి ఉన్న జిల్లాలలో ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లాల వారిగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రగతి వివరాలు సమీక్షించారు. వారంలోగా అన్ని జిల్లాల ఎస్ఐఆర్ ప్రక్రియ 90 శాతానికి చేరుకోవాలని, వీలైనంత త్వరగా ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని చెప్పారు. ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారములో ఆధార్ నంబరు నమోదు చేయడం కేవలం ఐచ్చిక మాత్రమే అని, తప్పనిసరి కాదని వివరించారు. కలెక్టర్లంతా ప్రక్రియ పూర్తయ్యే వరకు పర్యవేక్షణ ఉంచాలని చెప్పారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో






కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## జీవో-25 సవరణతో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి: తపస్

**ఎల్లారెడ్డి, జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఆగస్టు 1న హైదరాబాద్‌లో నిర్వహించే "చలో హైదరాబాద్" మహాధర్నా పోస్టర్లను కొత్తబాద్ మోడల్ స్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు భూనేకర్ సంతోష్ మాట్లాడుతూ, జీవో-25ను సవరించి ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పీఆర్సీ, డీఏలు, సీపీఎస్ రద్దు, 317 జీవో బాధితులకు బదిలీలు, పదోన్నతులు, పెండింగ్ బిల్లుల విడుదల




తదితర ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థుల అభ్యసన నైపుణ్యాల పెంపునకు అధ్యాపకులు కృషి చేయాలి: కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు అధ్యాపకులు వినూత్న బోధనా పద్ధతులను అవలంబించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు.జిల్లా ఇంటర్మీడియేట్ కార్యాలయంలో తెలుగు లెక్చరర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు సబ్జెక్టులపై స్పష్టత కలిగేలా బోధించడంతో పాటు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అధ్యాపకులకు సూచించారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, ఆన్‌లైన్ విద్యా వనరులను వినియోగించాలని, విద్యార్థులకు ప్రతిరోజూ హోంవర్క్ ఇచ్చి వారి ప్రగతిని అంచనా వేయాలని తెలిపారు.అనంతరం శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులకు కలెక్టర్ పాల్గొనిక ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారి జాదవ్ గణేష్ కుమార్, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో సింగరేణి దేశానికే ఆదర్శం



**మందమర్రి జులై 21 (తెలంగాణ వాణి)**

పర్యావరణ పరిరక్షణలో సింగరేణి సంస్థ దేశానికే ఆదర్శమని ఏరియా జి ఎం రాధాకృష్ణ పేర్కొన్నారు.సింగరేణి ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలో మంగళవారం బృహత్ వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ ప్రాంగణంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ స్వయంగా మొక్క నాటి అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు నల్ల బంగారాన్ని ఉత్పత్తి చేయడమే కాకుండా, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో సింగరేణి సంస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.బొగ్గు తవ్వకాలతో పాటు, హరితాహార సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మేము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ప్రతీ ఉద్యోగి ఏడాదికి కనీసం ఒక మొక్కను నాటడమే కాకుండా, దానిని ఒక బాధ్యతగా దత్తత తీసుకుని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నర్సరీలో 500 మొక్కలు నాటినట్లు తెలిపారు.?ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం,జి ఎల్ ప్రసాద్, ఎస్.కె ఏజెంట్ సంతోష్ కుమార్, కేకే ఏజెంట్ ఖాదిర్, ఐ ఈ డి (డి జి యం) కిరణ్ కుమార్, ఫారెస్ట్ అధికారి నవీన్, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్యాబ్స్ ట్రేడ్ యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఉప్పుల సందీప్

**తిమ్మాపూర్, జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర క్యాబ్స్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ కరీంనగర్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జి షేక్ మీరా సాహెబ్ పాషా తెలిపారు.జిల్లా అధ్యక్షుడిగా ఉప్పుల సందీప్, కార్యాధ్యక్షుడిగా కొట్టె సంపత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చల్లా కార్తీక్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ క్యాబ్ డ్రైవర్ల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. కొత్తగా ఎన్నికైన నాయకులకు యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్లు అభినందనలు తెలిపారు.

## ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆలకుంట సారయ్య.

### అంతర్గాం మండల ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం.



**పెద్దపల్లి :జులై, 21తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించారు. అసోసియేషన్ అభివృద్ధి, ట్రాక్టర్ యజమానులు మరియు రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది.నూతన కమిటీలో అధ్యక్షుడిగా ఆలకుంట సారయ్య, ఉపాధ్యక్షుడిగా రాపాక సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా వేముల రాజ్ కుమార్, కార్యదర్శిగా లోకిని వెంకటేష్, కోశాధికారిగా ముద్దంగుల సమ్మయ్య, నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానుల సంక్షేమం, రైతులకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం, ఐక్యతతో సంఘాన్ని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు.నియామకానికి హాజరైన సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ, అసోసియేషన్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## జాతీయ రహదారి విస్తరణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు

- అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- ప్రజల సొమ్ముతో చేసే పనుల్లో అవినీతి, నిర్లక్ష్యం సహించేది లేదు..!
- ప్రమాణాలు పాటించకపోతే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి నేరుగా ఫిర్యాదు చేస్తా: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, జూలై 21, (తెలంగాణ వాణి రిపోర్టర్)**

రూ.1,200 కోట్ల భారీ వ్యయంతో మదీనా గూడ నుంచి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి--65 విస్తరణ పనుల్లో జరుగుతున్న తీవ్ర నిర్లక్ష్యం, నాణ్యతా లోపాలపై పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యం కోసం చేపట్టిన అభివృద్ధి పనులను కొందరు కాంట్రాక్టర్లు తమ స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మార్చుకున్నారని మండిపడ్డారు. మంగళ వారం సాయంత్రం పటాన్ చెరు లోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు, కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధి లోని బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి రుద్రారం గణేష్ గడ్డ వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా గాలికొదిలేశారని ఆయన ఆరోపించారు. నిర్మించిన కొద్ది రోజులకే సర్వీస్ రోడ్లు దెబ్బ తినడం, వర్షపు నీటి కాలువలు కూలిపోవడం అధికారుల పర్యవేక్షణ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రహదారి విస్తరణలో వెలికి తీసిన విలువైన మట్టిని ప్రజా అవసరాలకు వినియోగించకుండా ప్రైవేట్ సంస్థలకు అమ్ముకోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు ఆ మట్టిని అందించాలని ఎన్నిసార్లు కోరినా స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. రహదారి విస్తరణలో తొలగించిన మహనీయుల విగ్రహాలను పటాన్ చెరు సాకి చెరువు కట్టపై ప్రతిష్ఠించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించు కోకపోవడం ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. ఇప్పటి వరకు 20 సార్ల కు పైగా సమీక్ష సమావేశాలు నిర్వహించినా పనుల్లో ఎలాంటి మార్పు కనిపించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కాంట్రాక్టర్లు, అధికారులు వెంటనే తమ పనితీరును మార్చుకుని నాణ్యతతో పనులు పూర్తి చేయాలని, లేకపోతే ప్రజల తరపున కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చేస్తానని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ డీఈ సందీప్, కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( జులై 21) :**







రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఒ పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా ఒ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, తెలంగాణ శాసనసభ డిప్యూటి స్పీకర్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవ రెడ్డి, కడియం శ్రీహరి, కె.ఆర్. నాగరాజు, డా. మురళి నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్‌నీనో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.వర్షాభావ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను నియమించినట్లు తెలిపారు. వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారని చెప్పారు. సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి అవసరమైన సహాయం కోరనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కోతుల బెడద నివారణ చర్యలపైనా రైతులకు సూచనలు ఇవ్వాలని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఏదైనా లోపం తలెత్తితే 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాదుల ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. దేవాదుల, సాగునీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ సమన్వయాన్ని ములుగు జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను సన్నద్ధం చేయాలి: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ, ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాల నేపథ్యంలో రైతులకు తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా లెమన్ గ్రాస్ వంటి ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు.వర్షాభావ పరిస్థితుల్లో పశుసంవర్ధక రంగానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి అవసరాలకు సరిపడా నీటి లభ్యతపై వెంటనే సమగ్ర నివేదికలు సిద్ధం చేసి అందించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పైస్థాయి అధికారుల నుంచి క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టడం ద్వారానే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడగలమని మంత్రి అన్నారు .ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సామాజిక బాధ్యతతో పనిచేస్తే వర్షాభావ పరిస్థితులను విజయవంతంగా అధిగమించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## జాతీయ రహదారులపై ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

- స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్
- హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా అధికారులు







**దిలాబాద్, జులై : 21 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యమని స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్ స్పష్టం చేశారు. జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలపై స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, పోలీస్ శాఖ, జాతీయ రహదారి శాఖ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారుల వెంట భారీ వాహనాలు, ట్రక్కులు పార్కింగ్ చేయవద్దని సూచించారు. నిర్దేశిత ప్రాంతాలు మినహా ఎక్కడా వాహనాలు పార్కింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. అలాగే రోడ్డుపై ఆక్రమణలు ఉండకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు, అధికారులు, పోలీసులు, జాతీయ రహదారుల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని, అలాగే జాతీయ రహదారుల వెంట పోలీస్, రవాణా శాఖ అధికారుల పెట్రోలింగ్ వాహనాలు ఎప్పుడూ పెట్రోలింగ్ చేసేలా చూడాలని సూచించారు. ఆ వాహనంలో అత్యవసర సేవలు అందించే సామాగ్రి అందుబాటులో ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తమ జిల్లా పరిధిలో అన్ని ఆసుపత్రుల వివరాలు, ట్రామా కేర్ సెంటర్ల వివరాలు మ్యాపింగ్ చేసి అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అన్ని జిల్లాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ప్రభుత్వ ఆదేశాలు పక్కాగా అమలు**

రోడ్డు భద్రత కింద జారీ చేసిన ఆదేశాలను జిల్లాలో పక్కాగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ జాతీయ రహదారుల వెంట గుర్తించిన బ్లాక్ స్పాట్స్ సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రూ, రాజేశ్వర్, రవాణా శాఖ అధికారి కిషోర్ బాబు, జిల్లా వైద్యాధికారి.డా.సాధన, రోడ్డు భవనలు, పోలీస్, నేషనల్ హైవే, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో సఫాయి అప్నా భీమారీ భగావో కార్యక్రమం.

**హుస్నాబాద్, జూలై 21(తెలంగాణ వాణి ఆర్ సి)**



హుస్నాబాద్ పట్టణంలోని 3వ వార్డులో పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో సఫాయి అప్నా భీమారీ భగావో కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కౌన్సిలర్ కొండ రజిత తో మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పారిశుధ్యంపై అవగాహన కల్పించారు.చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం తో పాటు ఇంటి పరిసరాల ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. నిల్వ నీటిని తొలగించడం ద్వారాడెంగ్యూ,మలేరియా దోమలవ్యాప్తిని అరికట్టవచ్చునని తెలిపారు. పాత టైర్లు, కుండీలు, డ్రమ్‌లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చేతులను తరచూశుభ్రంగాకడుక్కోవాలనిసూచించారు.డయేరియా, డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. స్వచ్ఛమైన పరిసరాలే ఆరోగ్యకరమైనసమాజానికి పునాది అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు బూరుగు లత, కొండరజిత, పిల్లి తిరుపతి, పూదరివం ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యుడు ఎండి.హసన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రవికుమార్, జవాన్ సారయ్య, శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## 5వ వార్డు ప్రజల వినతికి మున్సిపల్ చైర్మన్ సానుకూల స్పందన

**ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా లక్ష్యమని హామీ**

**జమ్మికుంట,జులై 21,(తెలంగాణ వాణి ప్రతినిధి) :**




జమ్మికుంట పట్టణంలోని 5వ వార్డు ప్రజలు తమ కాలనీలోని కొన్ని గృహాలకు ఇప్పటికీ మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు కాలేదని పేర్కొంటూ మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ను మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. తమ ఇళ్లకు కూడా మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయించి శుద్ధమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని వారు కోరారు.వినతిని స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సమస్యపై సానుకూలంగా స్పందించారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని మిర్జిడు గ్రామం, కొత్తపల్లి ప్రాంతాల్లో అమృత్ పథకం ద్వారా తాగునీటి సరఫరా కోసం కొత్త పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అదే విధంగా 5వ వార్డులో పైప్‌లైన్ లేని గృహాలను గుర్తించి, ఆయా ఇళ్లకు కూడా మిషన్ భగీరథ కనెక్షన్ అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం మున్సిపాలిటీ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని చైర్మన్ పేర్కొన్నారు. సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావడం అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యాట్ల అవినాష్, రమేష్, కాళోజీ లక్ష్మణ్, సంజీవ్, శ్రీనివాస్, ప్రణీతతో పాటు 5వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పెళ్లి కాకపోవడంతో యువకుడి ఆత్మహత్య

**మందమర్రి, జూలై 21 (తెలంగాణ వాణి):**



మందమర్రి మండలంలోని అందుగులపేట గ్రామానికి చెందిన కొమ్ము రాజు (32) అనే ట్రాక్టర్ డ్రైవర్ పెళ్లి కాకపోవడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తమ్ముడు కొమ్ము సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## మట్కాపై ఉక్కుపాదం.. 34 మందిపై కేసులు

**ఆదిలాబాద్, జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



మట్కా వంటి అక్రమ జూద కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. 10 పోలీస్ స్టేషన్ల పరిధిలో 20 ప్రత్యేక బృందాలతో నిర్వహించిన తనిఖీల్లో మట్కా నిర్వాహకులు, బుకీలు, ఆటగాళ్లు సహా 54 మందిని తనిఖీ చేయగా, 34 మందిపై కేసులు నమోదు చేశారు. ఆన్‌లైన్ ద్వారా మట్కా నిర్వహిస్తున్న వారిపైనా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మట్కా ద్వారా అక్రమంగా సంపాదించిన ఆస్తులపై కూడా దర్యాప్తు చేపడతామని, గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు. మట్కా సమాచారాన్ని పోలీసులకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

## మరణించిన రైతు కుటుంబాలకు రూ.5 లక్షల రైతు బీమా చెక్కుల అందజేత

### కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



**లక్షెట్టిపేట, జూలై 21 (తెలంగాణ వాణి):**

మండలంలోని అంకతిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన రైతు సదస్సులో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల అకాల వర్షాల కారణంగా మృతి చెందిన నలుగురు రైతుల కుటుంబాలకు రైతు బీమా పథకం కింద రూ.5 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. నంతరం మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతుబంధు, రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ జిల్లా, రాష్ట్ర నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొల్లూరు నూతన సీఐ చింతల సైదీరెడ్డిని కలిసిన పర్స శ్యామ్‌రావు



**తెల్లాపూర్ - కొల్లూరు, జూలై 21 (తెలంగాణ వాణి):**
కొల్లూరు పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన చింతల సైదీరెడ్డిని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలతో సమన్వయం పెంచుకొని వారి సమస్యల పరిష్కారంలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దోకూరి రామ్మోహన్ రెడ్డి, కల్పన శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఉమేష్, మాజీ ఉపసర్పంచ్ కావలి రాములు, మాజీ వార్డ్ సభ్యుడు పెంటయ్య, కుమ్మరి రాజు, రవీందర్ రెడ్డి, కవి రాజు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్, జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, కలెక్టర్ మున్సిపాలిటీకి సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్య పనులు కొనసాగించాలని అన్నారు. వర్షాకాలం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ లు రవి బాబు, సుందర్ సింగ్, యాదయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఆసుపత్రిలో మరింత మెరుగైన వైద్యసేవలు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, జులై : 21 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
రిమ్స్‌లో వైద్య సేవలు మరింత మెరుగుపడాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. రిమ్స్ ఆస్పత్రిలోని డైరెక్టర్ ఛాంబర్లో వివిధ విభాగాల అధిపతులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా వివిధ విభాగాలకు అవసరమైన అత్యవసర వైద్య పరికరాలను కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశ నిర్ణయాలకు అనుగుణంగా, ప్రస్తుతం ఆసుపత్రిలోని వివిధ విభాగాలకు అత్యవసరంగా కావలసిన వైద్య పరికరాల తుది జాబితాను సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. ప్రధానంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, యూరాలజీ, ఈఎన్‌టీ, అనస్థీషియా, ఆర్థోపెడిక్స్, డెంటల్, ఆప్తాల్మాలజీ, సైకియాట్రీ, క్యాజువాల్టీ, డయాలిసిస్ విభాగాలకు అవసరమైన పరికరాలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జైసింగ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దీపక్ పుష్కర్, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేటలో ఎల్‌నినోపై రైతులకు అవగాహన.

**సబీహ వ్యవసాయ విస్తరణ అధికారి.**




**అక్కన్నపేట, జూలై 21(తెలంగాణ వాణి ఆర్ సి)**
అక్కన్నపేట గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి సబీహా ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలఎంపికచేసుకోవాలని సూచించారు. కంది, పెసర,మినుము,నువ్వులు, జొన్న, సజ్జ, వేరుశెనగ వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అలాగే తక్కువ కాల వ్యవధి గల పంటరకాలను ఎంపిక చేసుకోవడం, నేలలో తేమను సంరక్షించే పద్ధతులు పాటించడం, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ సలహాల మేరకు సాగు పనులు చేపట్టాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావం, ఆరుతడి పంటల సాగుపై రైతుల సందేహాల ను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్నారపు సంపత్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంలోనూ జర్నలిస్టుల గర్జన

- **అక్రిడిటేషన్ కార్డుల జాప్యంపై రోడ్డెక్కిన జర్నలిస్టులు**
- **అర్హులందరికీ వెంటనే కార్డులు ఇవ్వాలని డిమాండ్...**





**రాజన్న సిరిసిల్ల,జూలై 21 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న తీవ్ర జాప్యానికి నిరసనగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-హెచ్ 143) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన “చలో కలెక్టరేట్” కార్యక్రమం భారీ విజయాన్ని సాధించింది. జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామల గట్టు నాయకత్వంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయకుండా నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రయాణ సౌకర్యాలు, ఇతర అధికారిక గుర్తింపు ప్రయోజనాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల్లో బస్సు పాస్‌ను ఆరుసార్లు రెన్యువల్ చేయించుకోవాల్సిన దుస్థితి రావడం తెలంగాణ జర్నలిస్టు సమాజాన్ని అవమానించే చర్యేనని మండిపడ్డారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం భారీ వర్షంలోనూ రోడ్డెక్కాల్సిన పరిస్థితి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఏమాత్రం మంచిది కాదని హెచ్చరిస్తూ, ప్రభుత్వం ఇకనైనా స్పందించి అర్హులందరికీ వెంటనే పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా జరుగుతున్న విషయం తెలుసుకున్న కలెక్టరేట్ అధికారి అక్కడికి చేరుకుని నాయకుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఈ సందర్భంగా “జై తెలంగాణ... జై తెలంగాణ”, “జోహార్ తెలంగాణ జర్నలిస్టు అమరవీరులు”, “వి వాంట్ జస్టిస్”, “అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి” అంటూ జర్నలిస్టులు నినాదాలు చేయడంతో కలెక్టరేట్ ప్రాంతం మారుమోగింది. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పరకాల ప్రవీణ్, రేగుల రాంప్రసాద్,రసూల్, సయ్యద్ అలీ, రాపల్లి సంతోష్, సిహెచ్ దేవరాజు,మల్లికార్జున్, కలీం, దేవేందర్, జిల్లా రమేష్, చౌటుపల్లి వెంకటేష్, రియాజ్ గోవిందు వేణు, బట్టు శ్రీనివాస్, ఫహద్, కంటాల విజయ్, పంపరి నాగరాజు, శ్రీకాంత్, రెడ్డి మల్ల సత్యనారాయణ పోతుల గాంధీ బాబు,జింక శ్రీధర్, వసీం, జనగామ రమేష్, పండుగ స్వామి, సలీం, జితేందర్, విష్ణు గంగాధర్, ఆసిమ్, నయిమ్,సదుమల్ల తిరుపతి, పరుపుల నారాయణ ప్రసాద్, సత్యం, రెడ్డి మల్ల నరసయ్య, కృష్ణ, అజర్, గడ్డం రవి, సంతోష్ తదితర పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- **ప్రతి రైతు ఫామ్ పాండ్‌ల నిర్మాణానికి ముందుకు రావాలి**
- **జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్, జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మారుమూల గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. మంగళవారం కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో పర్యటించిన కలెక్టర్ గ్రామంలోని తాగునీటి వసతి, విద్యుత్, టెలికాం సేవలు, ఇతర మౌలిక సదుపాయాలపై స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గ్రామస్తులకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉన్న నేపథ్యంలో గ్రామపంచాయతీ తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపితే వెంటనే నూతన బోరుబావి మంజూరు చేస్తామని తెలిపారు. బోరుబావి ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని, ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల సంరక్షణకు ఫామ్ పాండ్‌లు అత్యంత ఉపయోగకరమని పేర్కొన్న కలెక్టర్, ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పాండ్ నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని రైతు ఏర్పాటు చేసిన ఫామ్ పాండ్‌ను పరిశీలించి, ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రైతులతో పాటు కొత్తగా ముందుకు వస్తున్న రైతులను అభినందించారు. గ్రామంలో మరిన్ని ఫామ్ పాండ్‌లు ఏర్పాటయ్యేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామంలో టెలికాం సేవల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూగర్భ జలాల పరిరక్షణలో ప్రతి గ్రామస్థుడు భాగస్వామి కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీపీఓ శ్రీనివాస్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, సర్పంచ్ శివాజీ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ యువత ఉద్యోగాల కోసం ఏనాడైనా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచంచిదా

**బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్!**



**బోథ్,జూలై 21(తెలంగాణా వాణి ప్రతినిధి):**
గత ప్రభుత్వం మేం నోటిఫికేషన్లు ఇచ్చాం రేవంత్ రెడ్డి భర్తీ చేశారని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. పేపర్ లీకేజీలతో వందల కోట్లు సంపాదించుకున్నారు తప్పపరీక్షలు నిర్వహించి ఉద్యో గాలు భర్తీ చేయాలని మీ కుటుంబం, బిఆర్ఎస్ ఏనాడైనా ఆలోచించిందా నిరుద్యోగుల పట్ల మీరెప్పుడైనా ఆలోచించారా .మానవీయ కోణంలో చూశారా. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అడ్డంకులను తొలగించి ఉద్యోగాలు భర్తీ చేసాము. సీఎం రేవంత్ రెడ్డి ఎల్బీ స్టేడియం సాక్షిగా, శిల్పకళా వేదిక సాక్షిగా తల్లిదండ్రుల ముందు నిరుద్యోగ యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందించాం. ఆ తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూశాం. పదేళ్లు మీరు నోటిఫికేషన్లు వేయడం తప్ప నియామక పత్రాలు ఎందుకు ఇవ్వలేదో ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేకపోయారు. ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు మేం ఎలా భర్తీ చేసాము. ఇది ప్రజా ప్రభుత్వం చిత్త శుద్ధి, నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల చిత్త శుద్ధితో ఉంది ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు.

## జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు

**రోడ్డు భద్రతపై జిల్లా అధికారులకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశాలు**




**జగిత్యాల: జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమర్థవంతమైన రోడ్డు భద్రత చర్యలు అమలు చేయాలని రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి జాతీయ రహదారులపై రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు. వికాస్ రాజ్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు సంబంధించి సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను అన్ని రాష్ట్రాలు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఇప్పటివరకు బీహార్, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాలు మాత్రమే అనుసరణ నివేదికలు సమర్పించాయని, మిగిలిన రాష్ట్రాలు కూడా త్వరితగతిన నివేదికలు పంపాలని అన్నారు. జాతీయ రహదారులపై అనధికారిక పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని, భారీ వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, పెట్రోలింగ్‌ను బలోపేతం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారుల అధికారులు, పోలీసు శాఖ, ఇతర సంబంధిత శాఖలు కలిసి సమన్వయ సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అలాగే, రహదారులపై ఆక్రమణలను వెంటనే తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల వెంట ఉన్న ఆసుపత్రులను మ్యాపింగ్ చేసి అత్యవసర వైద్య సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారుల పక్కన కొత్త మద్యం దుకాణాలకు లైసెన్సులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్న రహదారుల్లో ప్రమాదాలను తగ్గించే మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి జిల్లా రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలపై సమగ్ర కార్యాచరణ నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రోడ్డు భద్రత అంశాన్ని సుప్రీంకోర్టు అత్యంత నిశితంగా పర్యవేక్షిస్తోందని, అన్ని శాఖల సమన్వయంతో చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రవాణా శాఖ అధికారి సంధానితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దళిత నాయకుని ఇంట్లో కేటీఆర్ భోజనం

**లక్షెట్టిపేట, జూలై 21(తెలంగాణ వాణి)**
మండలంలోని రంగపేట కు చెందిన చిప్పకుర్తి నారాయణ అనే బీఆర్ఎస్ దళిత నాయకుని ఇంట్లో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సహపంక్తి భోజనం చేశారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి,జీవన్ రెడ్డి, విజిత్ రావు ఇతర నాయకులు సైతం ఈ సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ తమ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసా కల్పించారు. రాబోయే రోజుల్లో కార్యకర్తలకు కెసిఆర్ ఆధ్వర్యంలో అధిక ప్రాధాన్యత ఇస్తామని, కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు భయపడవద్దని, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు బీఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపు ధోరణి మానుకోవాలని అంతకుముందు జరిగిన భారీ బహిరంగ సభలో కేటీఆర్ ప్రేమ్ సాగర్ రావును హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజురా రామాలయ నిర్మాణానికి టెండర్ ఆమోదం.. గ్రామస్తులకు పత్రాల అందజేత



**నిర్మల్ - లోకేశ్వరం: జూన్ 21(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామంలో నిర్మించనున్న రామాలయానికి సంబంధించిన టెండర్ ఆమోద పత్రాలను మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి గ్రామస్తులకు అందజేశారు. సుమారు రూ.50 లక్షల వ్యయంతో ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో రూ.40 లక్షలు సీఎంజీఎఫ్ నిధులు,రూ.10 లక్షలు గ్రామస్తుల విరాళాలుగా సమకూరనున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే ఒప్పంద ప్రక్రియ పూర్తి చేసి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. టెండర్‌కు ఆమోదం లభించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ముధోల్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్యామల,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముత్త గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసన్న,ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగాధర్,మండల సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# చెరువుల సుందరీకరణకు కృషి

- **ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు**
- **పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, జూలై 21, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
అమీన్పూర్, పటాన్ చెరు సర్కిళ్ల పరిధిలోని చెరువుల అభివృద్ధి, సుందరీ కరణకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. చెరువుల బఫర్ జోన్లు, ఎఫ్టీఎల్ పరిధిలోని స్థలాల ఆక్రమణకు ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. మంగళవారం సాయంత్రం నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో గల పోచమ్మ కుంట, అమీన్పూర్ డివిజన్ పరిధిలోని దయారా పరిధిలోని జంగం కుంటల పరిధిలో చెరువు సరిహద్దులను నిర్ణయించి, సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వడక్పల్లి గ్రామ చెరువు బఫర్ జోన్ పరిధిలో ప్రముఖ నిర్మాణ సంస్థ బఫర్ జోన్ ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించిందని స్థానికులు ఫిర్యాదు చేయడం జరిగిందని, వెంటనే దానిని తొలగించి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తు తరాలకు నీటి వనరులను అందిస్తూ ప్రకృతి సమతుల్యతకు కీలకమైన చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని.. ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, డిఈ బాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల: జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జగిత్యాల పట్టణానికి చెందిన వనమాల రాధా, దివంగత వనమాల సత్యనారాయణ కుటుంబ సభ్యులు తమ స్వగృహంలో నిర్వహించిన సుదర్శన యాగంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజంగి నందయ్య కూడా హాజరై యాగంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త మోహన్, వీరబత్తిని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, మాజీ ఆర్‌టీఏ సభ్యుడు సుధాకర్ రావు, సాయి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యాగం అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సర్ కార్యక్రమాన్ని 100% పూర్తి చేయడమే లక్ష్యం: ఎక్కటీ రఘుపాల్ రెడ్డి



**వీణవంక,జూలై 21(తెలంగాణ వాణి ప్రతినిధి) :**

వీణవంక మండలంలో నిర్వహిస్తున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసి హుజురాబాద్ నియోజకవర్గంలో మండలాన్ని మొదటి స్థానంలో నిలబెట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటీ రఘుపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సర్ కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమైందన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. ప్రతి బి ఎల్ ఏ , కోఆర్డినేటర్ తమకు అప్పగించిన బాధ్యతలను సేవాభావంతో నిర్వహించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఒక్క అర్హుడైనా జాబితా నుంచి మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలోని సర్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయడంతో పాటు, ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ నిర్దేశిత గడువులో లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే కార్యక్రమం విజయవంతమవుతుందని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని ఎక్కటీ రఘుపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్ల శ్రీనివాస్, సర్పంచ్ చంద్ర మొగిలి, కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి, నల్ల కొండారెడ్డి, పంజాల సతీష్ గౌడ్, చేపూరి రాజు, పాణిగంటి మధుకర్, పల్లెర్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆయమ్మ ఔదార్యం

### పసి పిల్లలకు స్కూల్ బ్యాగ్ ల పంపిణీ




**భువనగిరి జూలై: 21(తెలంగాణ వాణి విలేఖరి)**

ఆమె చేసేది చిన్న ఉద్యోగం పిల్లలంటే ఆమెకు ఎంతో ప్రేమ, వారిని బడికి పంపడానికి నిత్యం ప్రయత్నిస్తోంది ఓ అంగన్వాడీ ఆయమ్మ. "సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడవోయ్" అన్న మహాకవి గురజాడ అప్పారావు స్ఫూర్తితో అంగన్వాడీ పిల్లలకు స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచిందో అంగన్వాడీ ఆయమ్మ. వివరాల్లోకి వెళితే భువనగిరి మండలం చందుపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మదిర కుమ్మరిగుడెం అంగన్వాడీ కేంద్రంలో "ఆయా" గా పనిచేస్తున్న దంతూరి ప్రేమలత చిన్న పిల్లలకు స్కూల్ బ్యాగులను, బహుమతిగా అందించి పిల్లలను ప్రోత్సహిస్తుంది. స్కూల్ బ్యాగ్ లే కాకుండా పలకలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, ఆట వస్తువులు మరియు బొమ్మలు ఇచ్చి పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు వెళ్ళే విధంగా కృషి చేస్తుంది ఈ అంగన్వాడీ ఆయమ్మ. అంగన్వాడీ ఆయమ్మ ను ఆదర్శంగా తీసుకుని పిల్లలందరూ పాఠశాలకు వెళ్ళే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు మేధావులు, విద్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కుమ్మరి గూడెం అంగన్వాడీ ఆయా ప్రేమలత ను అభినందించారు

## కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఘన సన్మానం

### శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



**ఇల్లంతకుంట, జూలై 21,( తెలుగు నాడు ప్రతినిధి ) :**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, పూల బొకే అందజేశారు. అనంతరం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, ఎడ్ల కిషన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి, గుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- ప్రతి బీఎల్‌వో రోజుకు 100 మంది ఓటర్ల వివరాలు డిజిటలైజ్ చేయాలి
- ఓటరు జాబితాకు సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు అవగాహన కల్పించాలి
- 50 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి






**జగిత్యాల: జూలై 21 (తెలంగాణ వాణి ప్రతినిధి )**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) రోజుకు కనీసం 100 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేసే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. జూలై 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 లక్షల ఓటర్ల వివరాలు డిజిటలైజ్ కాగా, గత ఏడు రోజుల్లో 22 లక్షల వివరాలు మాత్రమే నమోదు కావడం ఆశించిన స్థాయిలో లేదన్నారు. తదుపరి సమీక్ష నాటికి రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో డిజిటలైజేషన్ పురోగతి తక్కువగా ఉందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఓటరు జాబితాను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తున్నారనే వదంతులను వెంటనే ఖండించాలని అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారంలో ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమేనని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటర్లపై ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో ఇప్పటికే ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన వారికి మళ్లీ ఆఫ్‌లైన్ ఫారం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఓటరికి ఫారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఫారం నింపడంలో అవసరమైన సహాయం అందించాలని, అవగాహన వీడియోలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. కొంతమందికి ఎన్యూమరేషన్ ఫారాలు అందకపోవడం, కొందరి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించబడినట్లు ఫిర్యాదులు రావడం, జీవించి ఉన్న వారిని మరణించిన వారిగా నమోదు చేసిన ఘటనలు వెలుగుచూడడం ఆందోళనకరమని పేర్కొంటూ, ఇలాంటి పొరపాట్లను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. అలాగే, అధికారులందరూ తమ మొబైల్ నంబర్లను సంబంధిత వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నవీకరించుకోవాలని, 50 శాతం కంటే తక్కువ డిజిటలైజేషన్ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 80 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, ఈ ఆదివారం నాటికి 90 శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రతే లక్ష్యం

- ప్రజల భాగస్వామ్యంతోనే సమర్థ పోలీసింగ్:
- సీపీ గౌష్ ఆలం




**ఇల్లందకుంట, జూలై 21, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. మంగళవారం ఇల్లందకుంట మండలంలో పర్యటించిన ఆయన సీసీ కెమెరా నిఘా వ్యవస్థను ప్రారంభించి, వనమహోత్సవంలో మొక్కలు నాటారు. అలాగే విద్యార్థులకు అత్యవసర పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు ముద్రించిన ఎగ్జామ్ ప్యాడ్లను, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గ్రామాల్లో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, కేసుల దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటును విస్తరించాలని పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించిన ఆయన, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్లు పంపిణీ చేస్తూ, హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన సీపీ, మాదకద్రవ్యాలు, జూదం, సైబర్ మోసాలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్--ప్రజల సమన్వయంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు. పర్యటనలో భాగంగా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన సీపీ, పెండింగ్ కేసులు, రికార్డులు, ప్రభుత్వ ఆస్తులు, క్రైమ్ ప్రాపర్టీ, కేసుల దర్యాప్తు తదితర అంశాలను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో వేగం పెంచడంతో పాటు నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రతిపాదిత ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జమ్మికుంట రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, కార్యాలయ నిర్వహణ, రికార్డులు, పెండింగ్ ఫైళ్లు, పోలీసింగ్ పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమాల్లో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, హుజూరాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్, ఇల్లందకుంట ఎస్సై ఎం. క్రాంతికుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండల కేంద్రంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి



**జగిత్యాల /బుగ్గారం: 21 జూలై (తెలంగాణ వాణి విలేకరి)**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం రోజున నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని అర్హులైన 44 మంది లబ్ధిదారులకు 15,98,500 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర సమయంలో అండగా నిలిచే మీ అన్నగా నాయకుడ నై నిలిచి అన్నా అనగా నేనున్నానంటూ మీ పేదల పాలిట మీ బాగోగులు గుర్తించి సరియైన సమయంలో అండదండగా మీకు సేవలు అందించడానికి పనిచేస్తానంటూ తెలిపారు. ఈ యొక్క సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని కుటుంబాలకు ప్రభుత్వం సకాలంలో సహాయం అందిస్తూ వారి జీవితాల్లో భరోసా నింపుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి అర్హుల కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజా సేవే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు.

## రైతులపై బీఆర్ఎస్ నేతలు ముసలి కన్నీరు కారుస్తున్నారు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మారం, జూలై 21 (తెలంగాణ వాణి):**

ధర్మారం మండలంలోని పైడిచింతలపల్లి, రచ్చపల్లి గ్రామాల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పర్యటించారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నంది మేడారం గ్రామంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి నూతనంగా నిర్మించిన రెండు ఇళ్లను ప్రారంభించి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే రెండు అంగన్‌వాడీ కేంద్రాల భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మాజీ మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్ ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నారని, వారి విమర్శలు రాజకీయ ప్రేరేపితమైనవేనని అన్నారు. నంది రిజర్వాయర్ నీటిని సిద్ధిపేటకు మళ్లిస్తున్నారన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగిరెడ్డి తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్. రూప్లా నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సంఘ రంజిత్, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మేడ్వాన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

**పటాన్ చెరు, జూలై 21, (తెలంగాణ వాణి రిపోర్టర్)**

మండల పరిధి లోని రెండు పాఠశాలల్లో మంగళ వారం మేడ్వాన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ చేశారు. బచ్చుగూడ ప్రాథమికోన్నత పాఠశాల, రామేశ్వరం బండ వీకర్స్ కాలని స్కూల్ లో విద్యార్థులకు ఆట వస్తువులు అందజేశారు. ఈ కార్య క్రమంలో మేడ్వాన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ లు సరిత భుజంగ రెడ్డి, అంతి రెడ్డిలు, ఆయా స్కూల్ ల హెడ్ మాస్టర్ లు దండు జ్యోతి, మహరెడ్డి విఠల్ రెడ్డి లు ఉపాధ్యా యులు వసుంధర, షర్మిల, మంజుల తదితరులు పాల్గొన్నారు.





## రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా శ్రీ సుదర్శన హోమం

**రాజాపేట జూలై: 21 (తెలంగాణ వాణి విలేకరి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీ స్వామివారి ఆలయ శిఖర ప్రతిష్ట ఆయన సందర్భంగా ఆలయంలో మంగళవారం చిత్తా నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయ ప్రాంగణంలో ఉదయం 10:00 గంటలకు శ్రీ సుదర్శన హోమం, ఆలయ కమిటీ సభ్యుల భక్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు తదుపరి పూర్ణాహుతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ మహా దాసిర్ వచనము నిర్వహించారు ఆలయ అర్చకులు ఈ సందర్భంగా శ్రీ సుదర్శన హోమం చేయడం వల్ల కలిగే శుభ ప్రయోజనాలను ఈ సందర్భంగా భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి ట్రస్ట్ సభ్యులు చింతకింది ప్రవీణ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు బొద్దుల వెంకటేశం సామల భాస్కర్ కట్కం సంతోష్ చెన్నా బాల సిద్ధులు చెన్న నర్సింగరావు మాదూరి బాలయ్య లు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులకు విరాళం

**నాగిరెడ్డిపేట మండలం జులై 21:( తెలంగాణ వాణి ప్రతినిధి)**



నాగిరెడ్డి పేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి భారీ మొత్తంలో విరాళాలు అందిస్తున్నారని, అలాగే ప్రతి ఒక్కరు వారికి తోచిన విధంగా విరాళం ఇచ్చి నిర్మాణ పనుల్లో పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరారు . అయ్యప్ప ఆలయం నిర్మాణానికి మాల్తుమ్మెద గ్రామానికి చెందిన భారది వెంకట కృష్ణారెడ్డి తన కుమారుడు భారది ప్రహస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఆలయం నిర్మాణ పనులకు రూ,,21,116/- విరాళం అందజేశారు . ఇప్పుడున్న కార్యక్రమంలో భాగస్వాములై భారీ ఎత్తున విరాళాలు ఇచ్చి ఆలయ నిర్మాణం పూర్తిచేస్తుల కృషి చేయాలని ఆలయ కమిటీ కోరారు .

## వార్డులో పిచ్చి కాలుపు మొక్కలు తొలగింపు



**వనపర్తి : జూలై 21, (తెలంగాణ వాణి ప్రతినిధి)**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డ్ ఉప్పరి లచ్చన్న కాలనీ వాసులు నిత్యం పాముల బెడదతో ఇబ్బంది పడుతున్నమని కాలనీ ప్రజలు 22 వ వార్డ్ కౌన్సిలర్ ఏర్వ అరుణ మెకానిక్ శ్రీను దృష్టికి తీసుకెళ్తే వెంటనే జెసిబి తో కాలనీలోని చెత్త చెదారం, పిచ్చి కాలుపు మొక్కలను తొలగించడం జరిగింది. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు ఎప్పటికి అప్పుడు పరిష్కరిస్తునందుకు కాలనీ వాసులు ఏర్వ అరుణ మెకానిక్ శ్రీనుకు ధన్యవాదములు తెలిపారు.

## తేనెటీగల పెంపకం మంచి ఉపాధి మార్గం అన్న జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్

**మెదక్ జిల్లా జూలై 21:(తెలంగాణ వాణి ప్రతినిధి)**



మంగళవారం రోజున మెదక్ జిల్లాలోతేనెటీగల పెంపకానికి దరఖాస్తులు ఆహ్వానంపై జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూవ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం పొందేందుకు తేనెటీగల పెంపకం (దీవవ ఖవవజూఱఅస్త్ర) ఒక మంచి ఉపాధి మార్గం. అని వివరించారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం తేనె, మైనం, ప్రొపోలిస్ వంటి ఉత్పత్తుల ద్వారా అదనపు లాభం పంటలలో పరాగసంపర్కం పెరిగి దిగుబడి 20--30% వరకు పెరిగే అవకాశం పండ్ల తోటలు, కూరగాయలు, నూనెగింజల పంటలకు ఎంతో ఉపయోగకరం వీ×ణఎ పథకం ద్వారా అర్హులైన రైతులకు సబ్సిడీ అందుబాటులో ఉందని తెలిపారు..ఆసక్తి గల రైతులు మీ సమీప ఉద్యాన అధికారిని సంప్రదించాలని తెలిపారు. మెదక్ ఉద్యాన అధికారి (నూ): 8977714423, నర్సాపూర్ ఉద్యాన అధికారి (నూ): 8977714422, మెదక్ ఉద్యాన విస్తరణ అధికారి (ఎజూ): 9000591771, నర్సాపూర్ ఉద్యాన విస్తరణ అధికారి (ఎజూ): 9553960696 అల్లాదుర్గ్ ఉద్యాన విస్తరణ అధికారి (ఎజూ): 7730023315, "తేనెటీగల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందండి -- పంట దిగుబడిని పెంచండి -- ప్రకృతిని పరిరక్షించండి."అని వివరించారు.

## రామచంద్రపురం ఈఎస్ఐ ఆస్పత్రిని ఈఎస్ఐసీ ఆధీనంలోకి తీసుకోవాలి

### - పటాన్‌చెరులో ఈఎస్ఐసీ సబ్ రీజినల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి: ఎంపీ రఘునందన్ రావు

**పటాన్ చెరు, జూలై 21 (తెలంగాణ వాణి రిపోర్టర్):**




మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఢిల్లీలోని ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి తెలంగాణలో ఈఎస్ఐ సేవల విస్తరణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం ఈఎస్ఐ ఆస్పత్రిని ఈఎస్ఐసీ ఆధీనంలోకి తీసుకోవాలని, అలాగే పటాన్‌చెరులో ఈఎస్ఐసీ సబ్ రీజినల్ ఆఫీస్ ను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. రామచంద్రపురం ఈఎస్ఐ ఆస్పత్రి పటాన్‌చెరు, ఇస్నాపూర్, సదాశివపేటతో పాటు పరిసర పారిశ్రామిక ప్రాంతాలకు సమీపంలో ఉండటంతో వేలాది మంది ఈఎస్ఐ బీమా పొందిన కార్మికులు, వారి కుటుంబాలకు కీలక వైద్య సేవలు అందించే అవకాశముందని ఎంపీ తెలిపారు. అయితే ప్రస్తుతం మౌలిక వసతులు, వైద్యులు, సిబ్బంది కొరతతో పాటు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో రోగులు చికిత్స కోసం సనత్‌నగర్ లోని ఈఎస్ఐ మెడికల్ కాలేజీ, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిపై ఆధారపడాల్సి వస్తోందని వివరించారు. తెలంగాణలో లక్షలాది మంది ఈఎస్ఐ లబ్ధిదారులు ఉన్నందున రామచంద్రపురం ఆస్పత్రిని ఆధునిక వైద్య సదుపాయాలతో బలోపేతం చేసి, అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించాలని ఎంపీ కోరారు. అలాగే పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరులో ఈఎస్ఐసీ సబ్ రీజినల్ కార్యాలయం ఏర్పాటు చేస్తే కార్మికులకు ఈఎస్ఐ సేవలు మరింత వేగంగా, సమర్థవంతంగా అందుబాటు లోకి వస్తాయని డైరెక్టర్ జనరల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ రెండు అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని ఎంపీ రఘునందన్ రావు విజ్ఞప్తి చేశారు.

## శకల్ల గ్రామ బీఎల్ఓలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శాలువాలు కప్పి సత్కారం



**జగిత్యాల /బుగ్గారం: 21 జులై (తెలంగాణ వాణి విలేకరి )**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శకల్ల గ్రామములో మంగళవారం రోజున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా అత్యంత సమయాన్ని పాటించి పని పూర్తి చేసినందున శకల్ల గ్రామ బీఎల్ఓల అధికారులు పర్స సబిత,జక్క శ్రీదేవి, లను సేవలను గుర్తించి వారిని అభినందిస్తూ, వారికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శాలువాలు కప్పి సత్కరించారు.

వారి అంకితభావం మరియు అద్భుతమైన కృషిని విధి నిర్వహణలో శకల్ల బీఎల్ఓలు చూపిన చొరవ గుర్తించవలసినటువంటి సముదాయం అంటూ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో శకల్ల గ్రామ సర్పంచ్ పర్స రమేష్,గ్రామ వార్డు సభ్యులు, మండల గ్రామ సర్పంచులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సగౌడ్ రెవెన్యూ అధికారులు ఎంపీడీవో అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ తల్లిని వేధిస్తున్నారని పెద్ద కుమారుడిపై ఆరోపణ

### అధికారులను ఆశ్రయించిన బాధితురాలు



**ఏన్కూర్, జూలై 21 (తెలంగాణ వాణి):**

ఏన్కూర్‌కు చెందిన కొమ్మినేని రాధమ్మ (65) తన పెద్ద కుమారుడు, కోడలు ఆస్తి కోసం వేధిస్తున్నారని ఆరోపించారు. భర్త వెంకయ్య మరణానంతరం కుటుంబ ఆస్తిని ఇద్దరు కుమారులకు పంచినట్లు ఆమె తెలిపారు.తాను ప్రమాదంలో చేయి, కాలు విరిగిన సమయంలో చిన్న కుమారుడు శ్రీనివాస్, కోడలు తనను ఆదుకుని అన్ని విధాలుగా చూసుకున్నారని, అయితే పెద్ద కుమారుడు శేషయ్య, కోడలు అరుణ ఆస్తిని తమ పేరుపై రాయాలని ఒత్తిడి చేస్తూ దుర్భాషలాడి వేధిస్తున్నారని పాత్రికేయుల ఎదుట వాపోయారు. ఈ విషయమై తహసీల్దార్, పోలీస్ స్టేషన్, కల్లూరు సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులు పరస్పరం చర్చించుకునేందుకు కొంత సమయం కోరినట్లు చెప్పారు. మరోవైపు, చిన్న కుమారుడు శ్రీనివాస్ తల్లిని ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటున్నామని తెలిపారు. పెద్ద కుమారుడు శేషయ్య దంపతులు ఆరోపణలను ఖండిస్తూ భిన్నమైన వివరణ ఇచ్చారు.

# పోచారం అభయారణ్యంలో క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా కలెక్టర్

**పర్యాటక రంగంలో మెదక్ జిల్లా ఖ్యాతి జాతీయ స్థాయికి ఎదగాలి**

**మెదక్ జిల్లా జూలై 21: (తెలంగాణ వాణి ప్రతినిధి)**

పోచారం అభయారణ్యంలో క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, డి ఎఫ్ ఓ జోజి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ గంగాల, హవేలీఘన్పూర్ తాహసిల్దార్ సింధు రేణుక, డిపిఆర్ఓ రామచంద్ర రాజు.మెదక్ జిల్లాలో గల పర్యాటక, చారిత్రాత్మక వారసత్వ, ఆధ్యాత్మిక మరియు అభయారణ్యాలతో పర్యాటక సర్క్యూట్ రూపొందించడం జరుగుతుంది.

జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సీనియర్ కన్సల్టెంట్స్ శవంతి గుప్తా, భువన్ ల బృందం గత ఐదు రోజులుగా కొనసాగిన పలు పర్యాటక ప్రదేశాల సందర్శన ముగింపు

తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. సూచనలు సలహాలు,తెలంగాణ టూరిజం (పర్యాటక మరియు సాంస్కృతిక) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్, గారి ప్రత్యేక చొరవ మెదక్ శాసనసభ్యులు, మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక శ్రద్ధ, ప్రజా ప్రతినిధులు సహకారంతో పర్యాటక స్ఫూర్తితో ముందుకు

**పర్యాటక రంగంలో మెదక్ జిల్లా విశేష ఖ్యాతి .**

**----జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

సోమవారం రాత్రి హవేలీ ఘన్పూర్ మండలం పోచారం అభయారణ్యంలో క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు రాష్ట్ర పర్యాటక పురావస్తు శాఖ మంత్రివర్యులు



జూపల్లి కృష్ణారావు. సూచనలు సలహాలు,తెలంగాణ టూరిజం (పర్యాటక మరియు సాంస్కృతిక) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్, గారి ప్రత్యేక చొరవ , మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు , మైనంపల్లి రోహిత్ రావు , ప్రత్యేక దృష్టితో ప్రజా ప్రతినిధులు సహకరించిన తీరు మరువలేనిదని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు.మెదక్ జిల్లాలోని పర్యాటక సుందర ప్రకృతి రమణీయ వాతావరణానికి ప్రసిద్ధి చెందిన పోచారం అభయారణ్యంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంప్ ఫైర్ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందని తెలిపారు.మెదక్ జిల్లాలోని పర్యాటక, చారిత్రాత్మక వారసత్వ ఆధ్యాత్మిక అభయారణ్యాలతో ఒక సర్క్యూట్ రూపొందిస్తున్నట్లు తెలిపారు .

రాష్ట్రంలో పర్యాటక రంగ పర్యాటకశాఖ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో జిల్లాలో ఉన్న చారిత్రాత్మక ఆధ్యాత్మిక వారసత్వ కట్టడాలతో పాటుగా మెదక్ కు తల మాణికమైన పోచారం అభయారణ్యంప్రాంతాలను అభివృద్ధిపరిచి పర్యాటక రంగంలో మెదక్ జిల్లాకు విశేష గుర్తింపులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తీసుకురావడానికి కృషి ప్రయత్నంలో భాగంగా గత ఐదు రోజులుగా జిల్లాలోని అనేక ప్రాంతాలను జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సీనియర్ కన్సల్టెంట్స్ శవంతి గుప్తా, భువన్ ల బృందం పర్యాటక ప్రదేశాల సందర్శన ముగింపు దశకు చేరుకున్నట్లు తెలిపారు., డీఎఫ్ఓ జోజి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ గంగాల, హవేలీ ఘనపూర్ తాహసిల్దార్ సింధు రేణుక , ఈడియం సందీప్, అధికారులు పాల్గొని ప్రకృతి అందాలను ఆస్వాదించారు. క్యాంప్ ఫైర్ చుట్టూ సమావేశమైన అధికారులు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి, పోచారం అభయారణ్యాన్ని మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై పరస్పరం చర్చించారు.ప్రకృతి ఒడిలో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆహ్లాదాన్ని పంచడంతో పాటు పరస్పర సమన్వయాన్ని పెంపొందించేందుకు దోహదపడిందని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోచారం అభయారణ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి అడవుల పరిశుభ్రతను కాపాడాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తప్పుడు డాక్యుమెంట్ అప్లోడ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నఈ- డిస్టిక్ మేనేజర్

**మెదక్ జిల్లా జూలై 21: (తెలంగాణ పాణి ప్రతినిధి)**

మెదక్ జిల్లా పరిది లోని పలు మీసేవ కేంద్రాలను ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ సందీప్ ఆకస్మిక తనిఖీ చేశారు.కొత్తగా వచ్చిన ఎస్ ఎస్ సి మేమో ప్రింట్, యూరియా బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్ మరియు వ్యవసాయేతర మార్కెట్ విలువ సర్వీసుల గురించి మీసేవ నిర్వాహకులకు వివరించారు. ఏ విధమైన టెక్నికల్ సమస్యలు వచ్చిన అతి త్వరగా క్లియర్ చేస్తామని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ప్రతి అప్లికేషన్ నమోదు చేయాలని తెలిపారు.కులం, ఆదాయం, నివాసం, జనన , మరణ కుటుంబ ధృవీకరణ పత్రం, నేటివిటి, గ్యాప్ , నాన్ క్రిమీ లేయర్ వంటి సర్టిఫికేట్లు ఎన్ని సార్లు అయినా తీసుకునే వెసులుబాటు కలదని ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ సందీప్ తెలిపారు . మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి ఈ ఎస్ డిగైడ్లెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు.మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, ఖణ×ణ(సదరం), బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా



ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు.అదేవిదంగా రాష్ట్రంలో పౌర సేవలను పారదర్శకంగా వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. గ్రామ పాలనాధికారులు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వినియోగించుకునే విధంగా ప్రత్యేక మొబైల్ అనువర్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై పౌర సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, రెవెన్యూ సిబ్బంది నివేదికల సమర్పణ తదితర ప్రక్రియ మొత్తం ఆన్లైన్ విధానంలోనే కొనసాగుతుంది . అని తెలిపారు కాగిత రహిత విధానం అమలులోకి రావడంతో సమయానికి సేవలు అందడం, పారదర్శకత పెరగడం జరుగుతుందని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు. ప్రస్తుతం ఆదాయం,కులం, నివాసం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, లేట్ రిజిస్ట్రేషన్ బర్త్ మరియు డెత్, అగ్రికల్చరల్ మార్కెట్ వాల్యూ , గ్యాప్ సర్టిఫికెట్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. మీసేవ ద్వారా అప్లై చేస్తే దరఖాస్తు తొలుత గ్రామ రెవెన్యూ పాలనాధికారి(జీపీవో)కి లాగిన్‌లోకి వస్తుంది. ఆయన విచారణ తర్వాత మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఎంఆర్ఐ)కి, తదనంతరం ఆర్ఐ నేరుగా తహసీల్దార్ లాగిన్‌కి చేరవేరుస్తారని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు.అలాగే కొత్త విధానం ప్రకారం మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న వెంటనే దరఖాస్తుదారుడికి రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు ఒక ఎస్ఎంఎస్ వస్తుంది. అందులో అప్లికేషన్ నెంబర్ సర్వీసు పేరు చెల్లించిన ఫీజు వివరాలతో పాటు ఒక హైపర్ లింక్ ఉంటుంది. పౌరులు ఆ లింకు పై క్లిక్ చేసి తమ రసీదును ఎప్పుడైనా వీక్షించవచ్చు డౌన్లోడ్ చేసుకోవచ్చు లేదా ప్రింట్ తీసుకోవచ్చు సర్టిఫికెట్ చేతికి వచ్చేవరకు ఈ ఎస్ఎంఎస్ ను సురక్షితంగా ఉంచుకోవాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సూచించారు. దీనివల్ల కాగితాలు పోగొట్టుకునే భయం ఉండదు అలాగే మీసేవ అప్లికేషన్లో సదరు మెసేజ్ తిరిగి పంపించే సౌకర్యాన్ని కల్పించారని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 30న గండిగూడెం గ్రామ దేవతల ఆలయాల విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రారంభోత్సవం

- దయారా జంగంకుంట ఆక్రమణలపై కఠిన చర్యలు
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జూలై 21, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

అమీన్పూర్ డివిజన్ పరిధి లోని గండి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామదేవతల ఆలయాలలో ఆగస్టు 30న ప్రతిష్టాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించ బోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆలయంలో దుర్గమ్మ, భూలక్ష్మమ్మ, చిత్తారమ్మ దేవతల విగ్రహాలను ప్రతిష్టించ బోతున్నట్లు తెలిపారు. పనులు తుది దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. మరో రెండు వారాల్లో పనులు పూర్తిచేసి.. ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

**జంగంకుంట ఆక్రమణలపై కఠిన చర్యలు.**





సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ పరిధిలోని జంగంకుంట పరిధిలో ఇటీవల కొందరు మట్టి నింపుతూ ఆక్రమణలకు పాల్పడడంపై ఎమ్మెల్యే జిఎంఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల దయారా గ్రామస్తులు ఈ అంశం పైన ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా.. మంగళవారం ఉదయం స్థానికులతో కలిసి కుంటను పరిశీలించారు. కుంటకు ఒక వైపు నుండి మట్టి నింపుతూ అక్రమించేందుకు ప్రయత్నించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దార్ తో ఫోన్ లో మాట్లాడి, కుంటను ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కుంట పరిరక్షణకు సంపూర్ణ సహకారం అందిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రాజు, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# కమిషనర్ ఆకస్మిక తనిఖీ

- పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్
- పటాన్‌చెరు డివిజన్‌లో జీ ఎచ్ ఎం సి కమిషనర్ జీ. సృజన ఆకస్మిక తనిఖీ
- స్థానిక సమస్యలను వివరించి తక్షణ పరిష్కారం కోరిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు, జూలై 21, (తెలంగాణ వాణి రిపోర్టర్): "**

సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి జీ. సృజన, జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ తో కలిసి పటాన్ చెరు డివిజన్ లో మంగళవారం నాడు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కమిషనర్ కి పుష్ప గుచ్ఛం అంద జేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ డివిజన్ పరిధి లోని పలు కాలనీలలో దెబ్బతిన్న రహదారులు, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు, పనిచేయని వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కొరత వంటి అంశాలను వివరంగా వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను కూడా కమిషనర్ కు అంద జేసి, సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే శాంతి నగర్ కాలని, గోకుల్ నగర్ కాలనీలలో ఎస్ఎన్‌డీపీ ద్వారా రూ.45 లక్షలు మరియు రూ.19 లక్షలతో మంజూరైన అభివృద్ధి పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ, బడ్జెట్ నిధులు అందుబాటులో లేక పనులు ప్రారంభం కాలేదని కార్పొరేటర్ వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ జీ. సృజన అవసరమైన నిధులను విడుదల చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వీధి వీధి తిరుగుతూ స్థానిక సమస్యలను కమిషనర్ కి ప్రత్యక్షంగా చూపించి వివరించారు. ఈ సమస్యలు త్వరితగతిన పరిష్కారమైతే ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతారని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలుపుతూ కమిషనర్ కి వినతి పత్రాన్ని అంద జేశారు.వినతి పత్రంలో ప్రస్తావించిన అంశాలు.. శాంతినగర్ కాలనీలో నాలా సమస్యను శాశ్వత ప్రాతిపాదికన పరిష్కరించాలి. శాంతి నగర్ కాలనీలో మంజూరై మధ్యలో నిలిచిపోయిన సీసీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి. స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలి. గౌతమ్ నగర్ కాలనీలో కొత్త మ్యాన్‌హోల్స్ నిర్మించాలి. కటికే బస్తీలో తరచుగా పొంగి పొర్లుతున్న డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మార్చాలి.





చైతన్యనగర్ కాలనీలో ఏడు గుడుల పోచమ్మ దేవాలయం నుంచి ఆర్ ఒ బి రోడ్డు వరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి అనుమతి, నిధులు మంజూరు చేయాలి. సీతారామ పురం కాలనీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి.డ్రైనేజీ నీరు తాగు నీటిలో కలవడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నందున తక్షణ చర్యలు తీసుకోవాలి. వీధి దీపాల నిర్వహణను మెరుగు పరచడంతో పాటు సిబ్బంది కొరతను వెంటనే భర్తీ చేయాలి.ఓపెన్ జిమ్ పరికరాలను నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేసి, ఇప్పటికే ఉన్న పరికరాలకు మరమ్మతులు, నిర్వహణ చేపట్టాలి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పటాన్ చెరు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని, ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం అయ్యే వరకు నిరంతరం కృషి చేస్తామని, ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని తెలిపారు. కమిషనర్ ఆకస్మిక తనిఖీ పై స్థానిక ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టడం అభినందనీయమని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, డీఈ కృష్ణవేణి, ఈఈ సురేష్, ఏఈ లావణ్య, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ ఏ ఈ, స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## షాపుల నిర్వాహకులకు పోలీసుల కౌన్సిలింగ్

**సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని .ఎస్ఐ హనుమాన్ ఆదేశం.**



**హుజూర్ నగర్ జులై 21 తెలంగాణ వాణి**

హుజూర్‌నగర్:హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని వివిధ రకాల షాపుల నిర్వాహకులకు ఈరోజు హుజూర్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. హుజూర్‌నగర్ సెకండ్ ఎస్ఐ 2. హనుమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నిర్వాహకులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ హనుమాన్ మాట్లాడుతూ.. షాపుల నిర్వాహకులు అందరూ తమ షాపుల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గట్టిగా ఆదేశించారు. షాపుల పరిసరాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు, భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పోలీస్ సిబ్బంది మరియు షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.

## కోరుట్లలో ఘనంగా ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు

**పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అన్నం లావణ్య**

**కోరుట్ల, జూలై 21 (తెలంగాణ వాణి)**



కోరుట్ల పట్టణంలో ఆషాఢ మాసం పురస్కరించుకొని మహిళలు గోరింటాకు వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా గోరింటాకు తెచ్చుకుని, నూరుకొని చేతులకు పెట్టుకున్నారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగే ఆరోగ్య, ఆధ్యాత్మిక విశిష్టతలను ఈ సందర్భంగా మహిళలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరుట్ల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అన్నం లావణ్య పాల్గొన్నారు. ఆమెతో పాటు సంగెం గ్రామ సర్పంచ్ స్వరూప, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మి, మాజీ కౌన్సిలర్ రాధిక, ప్రముఖ మహిళా ప్రతినిధులు విజయ, నవ్య, కీర్తన, రజిత, జల, విజయ, సంగీత, శ్యామల, బుచ్చమ్మ, భూమిక, లలిత తదితరులు పాల్గొన్నారు. మహిళలందరూ ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొని గోరింటాకు విశిష్టతను చాటిచెప్పారు.

## జగన్నాథుడి దయ ఉంటే సకలం మన వెన్నంటే

**రథయాత్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**




**కోరుట్ల, జూలై 21(తెలంగాణ వాణి)**

జగన్నాథుడి దయ ఉంటే సకలం మన వెన్నంటే ఉంటాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలో జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించారు. పురవీధుల కుండా శోభాయమానంగా సాగిన జగన్నాథ రథయాత్ర లో వేలాది మంది భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలసి జగన్నాథుడు బలరాముడు సుభద్ర దేవిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీప్ ఢీకొని రైతుకి గాయాలు

**శంకరపట్నం, జూలై 21 (తెలంగాణ వాణి)**



కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామంలో రోడ్ క్రాస్ చేస్తుండగా జీప్ ఢీకొని రైతు గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కొత్తగట్టు గ్రామానికి చెందిన తూముల లక్ష్మణరావు పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తూ గ్రామపంచాయతీ ఎదురుగా గ్రామంలోనికి మలుగుతుండగా హుజురాబాద్ వైపు నుండి వస్తున్న జీప్ ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి, కుడికాలు విరిగింది. ఈ ఘటనను గమనించిన స్థానికులు 108 కి సమాచారం అందించడంతో ఈఎంటి సతీష్ రెడ్డి, పైలట్ గోపికృష్ణలు అక్కడికి చేరుకొని శతఘాతుడిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, అతని పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

## బొగత జలపాతం ఉధృతికి చీకుపల్లి తాత్కాలిక రహదారి దెబ్బతింది

**రాకపోకలు నిలిపివేత.. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ మనన్ భట్**




**ములుగు, జూలై 21 (తెలంగాణ వాణి):**



ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి గ్రామ పరిధిలోని ఇసుకవాగుపై నిర్మించిన తాత్కాలిక రహదారి భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతింది. దీంతో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు.సంఘటన స్థలాన్ని ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా రహదారి ఇరువైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేయించి, ప్రజలు ఆ మార్గంలో ప్రయాణించవద్దని సూచించారు. రహదారి మరమ్మతులు పూర్తయ్యే వరకు రాకపోకలు నిలిపివేస్తున్నామని, పనులు పూర్తయ్యాక తిరిగి అందుబాటులోకి తీసుకువస్తామని ఏఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో వెంకటాపురం సీఐ రమేష్, వాజేడు ఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రామవరం డిస్పెన్సరీ నందు డాక్టర్ మరియు సిబ్బందిని ఏర్పాటు చేయాలి

**జనరల్ మేనేజర్ షాలెం రాజుకు వినతి పత్రం ఇచ్చిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**

**కొత్తగూడెం సింగరేణి, జులై 21 (తెలంగాణ వాణి**




) ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియాలో గల రామవరం డిస్పెన్సరీ లో డాక్టర్, సిబ్బందిని ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు యండి రజాక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిస్పెన్సరీ నందు ప్రస్తుతం నర్సు ఒకరు మాత్రమే ఉన్నారని డాక్టర్, మరి కొంత సిబ్బంది సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు.రామవరం నందు రిటైర్డ్ కార్మికులు, ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న కార్మికులు, డిఎల్ఆర్ కార్మికులు, ఎక్కువ ఉన్నందున, డాక్టర్ సేవలు ఉద్యోగులకు అత్యవసరమని వివరించారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులు బీపీ, షుగర్,టాబ్లెట్ తెచ్చుకోవాలం టే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కి వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. అయితే ఆటో చార్జీలు ఎక్కువ అవుతున్నాయని, డాక్టర్, సిబ్బందిని ఏర్పాటు చేస్తే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కి వెళ్లకుండా రామవరం డిస్పెన్సరీ లోనే వైద్యం పొందే అవకాశం ఉంటుందని, అదే విధంగా ఉద్యోగులు కూడా డ్యూటీ ఆబ్సెంట్ చేసుకోకుండా ట్రీట్మెంట్ చేయించుకునే అవకాశం లభిస్తుందన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్ టాబ్లెట్ల తోపాటు కుటుంబ సభ్యులకు కూడా ట్రీట్మెంట్ చేయించుకునే అవకాశం కల్పించిన వారవుతారని తమకు ఐఎన్టి యుసి యూనియన్ ద్వారా తెలియజేయడం జరుగుతోందని పేర్కొన్నారు. దీంతో జి.ఎం సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు వివరించారు.

## ఎస్ఐఆర్ అవగాహనతో పాటు గ్రామ సమస్యలపై దృష్టి సారించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష**

**లక్ష్మీదేవిపల్లి, జులై 21 (తెలంగాణ వాణి)**



మండల పరిధిలోని లోతువాగు గ్రామపంచాయతీ అభివృద్ధిలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా స్పష్టం చేశారు.మంగళవారం గ్రామంలోని ప్రధాన కూడలిలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ఉద్దేశ్యం, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన సమగ్రంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, వివరాల్లో తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు.అనంతరం గ్రామంలో పర్యటించిన సాబీర్ పాషా దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ కార్యాలయ భవనం, డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాలను తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించిన ఆయన వెంటనే సంబంధిత అధికారులతో పాటు ఎమ్మెల్యే సాంబశివరావుతో మాట్లాడి, గ్రామపంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణం, డ్రైనేజీ పనులు త్వరగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి పనులకు తన వంతు సహకారం అందిస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సాబీర్ పాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో లోతువాగు ఉపసర్పంచ్ యాకూబ్ పాషా, వార్డు సభ్యురాలు బోయిన స్వరూప, సీపీఐ నాయకులు ఈసం రాము, పట్నం కుటుంబరావు, రజిని, మహేష్, బొమ్మగాని శ్రీను, నబీ, ఆదిలక్ష్మి, మాజీ వీవో అధ్యక్షురాలు ఉషారాణి, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు చొరవకు దక్కిన ఫలితం

- **రామకృష్ణాపురం రైల్వే గేట్‌కు మోక్షం**
- **ఆర్వోబి నిర్మాణంపై ముందడుగు**

**చింతకాని, జూలై 21 (తెలంగాణ వాణి)**



చింతకాని మండలం రామకృష్ణాపురం సమీపంలోని 107 రైల్వే గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణానికి ఎట్టకేలకు అడుగు ముందుకు పడింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించింది. దానికి తోడు గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన విజ్ఞప్తులు, వివిధ పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందన లభించింది. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ బాబ్జి ప్రసాద్ ఆధ్వర్యంలో రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్, ఇతర అధికారులతో కలిసి రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆర్వోబి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ అంశం.. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆమోదం తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉపసర్పంచ్ గాదె రామారావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్ మాట్లాడుతూ.. ఆర్‌ఓబీ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నిర్మాణం కోసం భూములు కోల్పోయే రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందజేస్తామని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే సర్వే పనులు ప్రారంభించి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరిస్తే ఆర్‌ఓబీ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎంపీ వద్దిరాజు కృషి.. రామకృష్ణాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం గ్రామస్తులంతా ఏడాది క్రితం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు రవిచంద్ర స్పందించి ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సందర్భంగా రామకృష్ణాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకత గురించి మంత్రికి వివరించారు. ఆ మేరకు కొద్ది రోజులకే రైల్వే మంత్రి స్పందించి ఎంపీ రవిచంద్ర కు లేఖ రాశారు. బ్రిడ్జి నిర్మాణ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, దీనిపై తొందరలో సముచిత నిర్ణయం తీసుకుంటామని హామీ ఇస్తూ మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు. ఆ మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రిత్వ కార్యాలయం నుంచి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపురం గ్రామస్తులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి చెరువుకు నీరు.. ప్రతి రైతుకు సాగునీరు అందిస్తాం: ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**జూలూరుపాడు, జూలై 21 (తెలంగాణ వాణి):**

జూలూరుపాడు మండలంలో సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్, పైపులైన్ పనులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం పరిశీలించారు. పనులను వేగవంతం చేసి ప్రతి చెరువుకు నీరు, ప్రతి రైతుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకుని సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలంలోని చెరువులు నింపడంతో పాటు పైపులైన్ ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు భూగర్భ జలాలు మెరుగుపడి తాగునీటి సమస్య కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి రైతులకు త్వరగా ప్రయోజనం చేకూరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.



## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి: కలెక్టర్ దివాకర్ టీఎస్

**బ్లాక్‌స్పాట్లలో శాశ్వత పరిష్కారం.. ప్రతి నెల రోడ్డు భద్రత కమిటీ సమావేశం**

**ఖమ్మం, జూలై 21 (తెలంగాణ వాణి):**




జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి, బ్లాక్‌స్పాట్లను శాశ్వతంగా సరిదిద్దాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఇల్లంబర్తి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి పాల్గొన్న కలెక్టర్, అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.జాతీయ రహదారులపై ఆక్రమణలు, అక్రమ ప్రవేశ మార్గాలను తొలగించాలని, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, అత్యవసర సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ప్రతి 40--50 కిలోమీటర్లకు వే-సైడ్ సౌకర్యాలు, పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఇకపై ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించి, రోడ్డు భద్రత చర్యల పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## వర్షంలోనూ ఆగని బీఆర్ఎస్ నేతల పర్యటన

**ఏజెన్సీ గ్రామాల్లో బాధితుల పరామర్శ.. కోదండ రామాలయానికి సహకారం హామీ**





**అశ్వరావుపేట, జూలై 21 (తెలంగాణ వాణి):**

అశ్వరావుపేట మండలంలోని రెడ్డిగూడెం, తోగ్గుడెం, తిరుమలకుంట ఏజెన్సీ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. డాక్టర్ భూక్యా ప్రసాద్‌రావు, కాసాని చంద్రమోహన్, జుజ్జురపు శ్రీరామమూర్తి గ్రామస్తులతో మాట్లాడి వర్షాల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు, సీజనల్ వ్యాధుల పరిస్థితిని తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఉమ్మల బాబురెడ్డి, కుర్సం రాజును పరామ ర్శించి మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. అనంతరం తోగ్గుడెంలోని శ్రీ కోదండ రామాలయ నిర్మాణ పనులను పరిశీలించి ఆలయ నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు బొల్లుకొండ చె న్నారావు, శ్రీనివాస్ రెడ్డి, మాడి ముత్యాలరావు, పానుగంటి ల క్ష్మణరావు బైటధర్మారావు యు గేందర్,జుజ్జురి సత్యనారాయ ణ, జగన్నాథం,నాగుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

**కలెక్టర్ దివాకర్ టీఎస్**

**ఐదు రోజుల్లో 90 శాతం లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశం**




**ఖమ్మం, జూలై 21 (తెలంగాణ వాణి):**

ఖమ్మం జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐ ఆర్) కార్యక్రమంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి, రానున్న ఐదు రోజుల్లో 90 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జిల్లాలో ఇప్పటికే 80 శాతం డిజిటలైజేషన్ పూర్తైందని, మరణించిన, ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల వివరాలు పరిగణనలోకి తీసు కుంటే ఇది 85 శాతానికి చేరిందని తెలిపారు. సోమ వారం ఒక్కరోజే 20 వేల మంది ఓటర్ల వివరాలు డిజి టలైజ్ చేసినట్లు వెల్లడించారు. అనంతరం అధికా రులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, పట్టణ ప్రాంతాల్లో పనులు వేగవంతం చేయాలని, తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశి ంచారు. బీఎల్‌వోలు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో సహకరించాలని, ఎన్నికల సంఘం అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.

## ఉద్యమకారుల కోసమే బీఆర్ఎస్‌లో బలయ్యాను

తాను ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని అని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళ వారం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి కవిత నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటం, గౌరవించటం కోసం కమిటీ ఏర్పాటు చేయటం సంతోషమని.. ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని.. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉన్నదని.. అది తప్పని నిరూపించాలని కోరారు. స్వతంత్రత సైనిక్ సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను కమిటీ స్టడీ చేయాలని.. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని డిమాండ్ చేశారు.ఉద్యమంలో ఉద్యమకారులతో భుజం భుజం కలిపి పోరాటం చేశానని.. అంతర్గత వేదికల్లో చెప్పి వారి కోసం పోరాటం చేశానని చెప్పారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com